సీఎం చంద్రబాబు నాయకత్వంలో
ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రస్థానంలో
నిలుస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ
సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం
చేస్తోంది. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో
పెట్టుబడులు పెరుగుతుండగా, వాటి
క్రెడిట్‌ను జగన్ తీసుకునే అనైతిక
ప్రయత్నం చేస్తున్నారు.



ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ

శనివారం 16.05.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 | సంచిక - 24 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00


# దేశానికే రక్షణ కవచంగా ఆంధ్రప్రదేశ్!





**రాయలసీమ నుంచే 5వ జనరేషన్ ఫైటర్ జెట్లు**

**ఆత్మనిర్భర్ లక్ష్యంలో ఆమ్కా ప్రాజెక్టు ముందడుగు**

**36 రోజుల్లో జెట్ స్పీడ్ లో ఈ ప్రాజెక్టుకు అనుమతులు**

**ప్రధాని మోదీ ఇచ్చిన పొదుపు ఉద్యమానికి ఏపీ సారధ్యం**

**కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి ఆమ్కా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు**

**పుట్టపర్తి (జర్నలిస్ట్ ఫైల్) :** అడ్వాన్స్డ్ మీడియంమీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు సహా వివిధ డిఫెన్సు యూనిట్లతో దేశానికి రక్షణ కవచంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలోని ఆమ్కా ప్రాజెక్టుతో ప్రధాని మోదీ ఆశిస్తున్న ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించే అవకాశం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఆమ్కా ప్రాజెక్టు సహా ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. డీఆర్డీఓలో భాగమైన ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలోని అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ ప్రాజెక్టు శిలాఫలకాన్ని ఇరువురు నేతలు ఆవిష్కరించారు. త్రివిధ దళాలకు రక్షణ ఉత్పత్తులను తయారు చేయనున్న కల్యాణీ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ఆధ్వర్యంలోని ఆగ్నేయాస్త్ర ఎనర్జిటిక్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, హెచ్ఎఫ్ సీఎల్ ప్రాజెక్టుల శిలాఫలకాలను కేంద్ర మంత్రితో కలిసి సీఎం ప్రారంభించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులోని డ్రోన్ సిటీలో ఏర్పాటు కానున్న 5 డ్రోన్ తయారీ, టెక్నాలజీ కంపెనీలను కూడా వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ంసత్యసాయి బాబా బోధనలతో ఈ ప్రాంతం నుంచి విశ్వ శాంతికి బాటలు పడ్డాయి. మిగతా 2లో...

## ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు

- పారదర్శకత, నాణ్యతకు పెద్దపీట వేస్తూ ఎక్సైజ్ విధానం
- ఎక్సైజ్ శాఖలో వినూత్న మార్పులకు శ్రీకారం
- ప్రజల ఆరోగ్యానికీ పెద్దపీట... పెరిగిన ఆదాయం
- మద్యం నాణ్యతపై ల్యాబుల్లో పెద్ద ఎత్తున పరీక్షలు
- ట్రాక్ అండ్ ట్రేస్, ఎక్సైజ్ సురక్ష యాప్‌లతో పారదర్శకత
- అవినీతికి తావు లేకుండా కలెక్టర్ల ఆధ్వర్యంలో షాపుల కేటాయింపు
- ఎన్నికల హామీ మేరకు కల్లుగీత కార్మికులకు 10శాతం షాపులు
- 23 నెలల పాలనలో ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు
- ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనపై పూర్తి ఫోకస్ పెట్టి గాడిలో పెట్టిన సీఎం

2 లో

## పోలవరం మనందరి బాధ్యత

- 2027 పుష్కరాల లోపే పోలవరం పూర్తి
- నిర్వాసితులకు రూ. 306 కోట్ల పరిహారం.
- లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేసిన ముఖ్యమంత్రి
- పోలవరం నిర్వాసితులతో సీఎం ముఖాముఖి

2 లో

## మే 26న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు చల్లని కబురు అందించింది భారత వాతావరణ శాఖ. నైరుతి రుతుపవనాలు మే 26న కేరళలో ప్రవేశించే అవకాశం ఉందని అంచనా వేసింది. మే 26న రుతుపవనాలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా దీనికి నాలుగు రోజుల అటు ఇటుగా అంటే మే 22 నుంచి మే 30 మధ్య రుతుపవనాలు తాకే అవకాశం ఉండవచ్చని ఐఎండీ వివరించింది. సాధారణంగా కేరళలో రుతుపవనాలు జూన్ 1 నాటికి ప్రవేశిస్తాయి. అక్కడి నుంచి ఉత్తరం వైపునకు విస్తరిస్తూ దేశంలోని మిగిలిన ప్రాంతాలకు చేరతాయి. కేరళలో రుతుపవనాల ప్రవేశం ద్వారా దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వం-కు కొనసాగే వర్షాకాలం అధికారికంగా ప్రారంభమవుతుంది. రుతుపవనాల రాకపై స్పష్టత రావడంతో దేశవ్యాప్తంగా అన్నదాతలు ఖరీఫ్ సాగు పనులకు సిద్ధమవుతున్నారు. కాగా, గతేడాది రుతుపవనాలు మే 24న ప్రవేశించినట్లు ఆ శాఖ వెల్లడించింది. మిగతా 2లో...

## జూన్ 21న నీట్ రీ ఎగ్జామ్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** నీట్ ప్రశ్నపత్రం ఎలా లీక్ అయిందనే విషయం త్వరలో బహిర్గతం అవుతుందని ఈ విషయంలో సీబీఐ అన్ని వివరాలు రాబడుతోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా నీట్ యూజీ -2026 పరీక్ష రద్దు నేపథ్యంలో రీ ఎగ్జామ్?పై ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. విద్యార్థులు ఎవరూ నష్టపోకూడదనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నామన్నారు. మిగతా 2లో...

## సాగునీటి కాలువలకు మోక్షం

- మొదటి ఏడాది లోనే ఓ అండ్ ఎం పనులకు 708 కోట్లు
- మూడో విడత లో 397 కోట్ల తో పనులు
- జూన్ మొదటి వారం లోగా కాలువల తవ్వకం పనులు పూర్తి చేయాలి
- మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఐదేళ్ల జగన్ అరాచక పాలనలో కాలువల వ్యవస్థ అస్తవ్యస్తమైపోయిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆవేదన చెందారు. మిగతా 2లో...

## ఒంటరిగా వెళ్లి దెబ్బతిన్నాం

- ఆటుపోట్లు తట్టుకుంటేనే పార్టీని నడపగలం
- పదవుల కంటే ప్రజల క్షేమమే ముఖ్యం
- ఆటుపోట్లు తట్టుకుంటేనే పార్టీ మనుగడ
- కార్యకర్తలే జనసేన మూలస్తంభాలు
- జనసైనికుల ఆత్మగౌరవం దెబ్బతిననివ్వను : పవన్ కల్యాణ్




**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్) :** పదవుల కంటే రాష్ట్ర సుస్థిరత, ప్రజల క్షేమం కోసం 2024 ఎన్నికల్లో పొత్తు నిర్ణయం తీసుకున్నట్లు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, కార్యకర్తలతో మంగళగిరిలో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. శస్త్రచికిత్స తర్వాత కోలుకున్న పవన్ మొదటి సారిగా పార్టీ నేతలు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన అనారోగ్యానికి దారి తీసిన పరిస్థితులపై మాట్లాడారు.

సైనస్ సమస్యతో చాలా ఇబ్బంది పడ్డానని కంటి చూపు పైనా అది ప్రభావం చూపటంతో ఆపరేషన్ తప్పనిసరైందని అన్నారు. పర్యటనలకు వెళ్లినప్పుడు అభిమానుల తాకిడి కారణంగా భుజం సమస్య వచ్చిందని తెలిపారు. తన ఆరోగ్యం కోసం ప్రార్థించిన అందరికీ సభా వేదికగా కృతజ్ఞతలు చెప్పారు. మిగతా 3లో...

## ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యం




- కూటమి పాలన రాష్ట్ర యువతకు స్వర్ణ యుగంలా మారింది
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** కూటమి పాలన రాష్ట్ర యువతకు స్వర్ణ యుగంలా మారిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ....కూటమి పాలన రాష్ట్ర యువతకు స్వర్ణ యుగంలా మారింది. రాష్ట్రంలో యువతకు ఓవైపు పెట్టుబడులు, పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ.. మరో వైపు ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీతో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1523 ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి నేడు నోటిఫికేషన్ విడుదల చేశాం. ఎన్నో ఏళ్ల నుంచి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. ఏ పత్రికలు చూసిన వాటి నిండా ఉద్యోగాల ప్రకటనలే, ఏ ప్రాంతంలో చూసిన యువత ముఖాల్లో చిరునవ్వులే. మెగా డిఎస్సితో 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం. దివ్యాంగ బ్యాక్లాగ్, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాం. మిగతా 3లో...




## సాగునీటి కాలువలకు మోక్షం



(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణ పనులు నీటికి వదిలేసారని ఆయన ధ్వజమెత్తారు. ఓఅండ్ఎం పనులు, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి పై ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదటి సంవత్సరంలోనే రెండు విడతలుగా ఓఅండ్ఎం పనుల కోసం 708 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నేడు కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, వంటి అత్యవసర, మరమ్మత్తులు పనుల కోసం 397 కోట్లు కేటాయించా మన్నారు.

గత 5ఏళ్ళ వైసిపి పాలనలో కాలువల్లో తూడు,గుర్రపుడెక్క, పూడికతీత వంటి కనీస నిర్వహణ పనులు చేయలేదన్నారు. ఆ కారణంగానే అన్నదాతలకు అ-పార నష్టం జరిగిందన్నారు.

అత్యవసర పనులు కోసం 10లక్షలు దాటితే, కాలయాపన లేకుండా, 7 రోజుల్లోనే షార్ట్ టెండర్లు పిలిచేలా కేబినెట్ ఆమోదించిన విషయాన్ని తెలియజేశారు. మొత్తం 6,502 పనుల్లో 5,943 పనులు సుమారు 91 శాతం సాగు నీటి సంఘాల ద్వారానే పనులు జరుగనున్నాయని వివరించారు.

ఖరీఫ్ నాటికి ఓఅండ్ఎం పనులు పూర్తిచేసేలా సిఈ స్దాయి నుండి కిందిస్దాయి అధికారులు వరకు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

ఓఅండ్ఎం పనులకు సంబందించి, ప్రతి వారం, పనుల వివరాలు, వర్క్ ప్రోగ్రెస్ రిపోర్టు అందించాలని నిమ్మల ఆదేశించారు. జలధారకు, ఓఅండ్ఎం పనులను కూడా సమన్వయం చేసి, భూగర్భ జలాలు పెంచడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెలలో జలధారపై కేంద్ర జలశక్తి మంత్రి సి. ఆర్.పాటిల్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారుతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారన్నారు. ఈ సమీక్ష లో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్, కడా కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహమూర్తి, సీఈలు, ఎస్ ఈలు, ఈఈ లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జూన్ 21న నీట్ రీ ఎగ్జామ్




(మొదటి పేజీ తరువాయి)

నీట్ కోసం విద్యార్థులు మళ్లీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. పరీక్షరాసే సమయం మరో పావుగంట పెంచుతున్నామని తెలిపారు. అభ్యర్థులు తమకు నచ్చిన నగరంలో పరీక్ష రాయొచ్చనని తెలిపారు. రీ ఎగ్జామ్ తేదీ ఖరారైందని జూన్ 21న ఎగ్జామ్ నిర్వహిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన అడ్మిట్ కార్డులు జూన్ 14 న విడుదల చేస్తామని తెలిపారు.

వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ బేస్ ఎగ్జామ్:

పేపర్ లీకేజీ సామాజిక రుగ్మత అని ఇందులో రాజకీయాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. పేపర్ లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఉపేక్షించబోమన్నారు. ఏటా కోటి మందికి ఎన్టీఏ పరీక్షలు నిర్వహిస్తోందని, వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ బేస్ నీట్ పరీక్ష నిర్వహించబోతున్నామని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తే మా మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వార్తలు చూసి భయపడొద్దన్నారు. ఈ సారి ఎలాంటి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూస్తామన్నారు.

## మే 26న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

**తీవ్రమైన ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం :** రాబోయే 24 గంటల్లో దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతాల్లోకి రుతుపవనాలు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది. “భారత ప్రధాన భూభాగంలోకి నైరుతి రుతుపవనాల విస్తరణ అనేది కేరళలో వాటి ఆగమనంతో గుర్తిస్తాం. వేడి, పొడి వాతావరణం నుంచి వర్షాకాలంలోకి జరిగే మార్పును సూచించే ఒక ముఖ్యమైన సూచిక ఇది. రుతుపవనాలు ఉత్తరం వైపుగా విస్తరిస్తున్న కొద్దీ, ఆయా ప్రాంతాల్లో వేసవిలో ఉండే తీవ్రమైన ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం లభిస్తుంది.” అని ఐఎండీ పేర్కొంది.

**సాధారణ స్థాయి కంటే తక్కువ వర్షపాతం :** ఈ ఏడాది రుతుపవన కాలంలో భారతదేశంలో సాధారణ స్థాయి కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని IMD తెలిపింది. దేశంలో తక్కువ వర్షపాతానికి కారణమయ్యే ‘ఎల్ నినో’ పరిస్థితులు ఏర్పడటమే దీనికి కారణం కావచ్చని IMD అభిప్రాయపడింది. రుతుపవన కాలాల్లో దేశంలో సాధారణంగా సుమారు 80 సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంటుంది. కాగా, ఈ రుతుపవన కాలానికి సంబంధించిన దీర్ఘకాలిక సగటు (1971-2020 మధ్య కాలం) 87 సెం.మీగా ఉంది.

దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడిగా నైరుతి రుతుపవనాలను పిలుస్తారు. నాలుగు నెలల పాటు సాగే ఈ రుతుపవన కాలం దేశానికి లభించే వార్షిక వర్షపాతంలో దాదాపు 70 శాతాన్ని అందిస్తుంది. వ్యవసాయానికి, పంటలకు, మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థకు, అలాగే జలాశయాలు, భూగర్భ జలాలను తిరిగి నింపడానికి ఇది అత్యంత కీలకం. మన దేశంలో 50 శాతానికి పైగా నికర సాగుభూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశం మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40శాతం దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి.

**92 శాతం వర్షపాతం మాత్రమే నమోదయ్యే అవకాశం :** ఇదిలా ఉండగా, దేశ వ్యవసాయ రంగానికి కీలకమైన నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం పడనుందని ఇప్పటికే భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. ఈ ఏడాది జూన్- సెప్టెంబర్‌లో నైరుతి రుతుపవనాల వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలిపింది. దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం 92 శాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. ఫలితంగా దేశంలోని వ్యవసాయం, నీటి వనరులు, పర్యావరణంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని చెప్పింది.

# దేశానికే రక్షణ కవచంగా ఆంధ్రప్రదేశ్!

(మొదటి పేజీ తరువాయి)




ఇప్పుడు పుట్టపర్తిలో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అడ్వాన్స్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు రావటం ఎంతో కీలకంగా మారింది. దేశం గర్వించే వ్యూహాత్మకమైన రక్షణ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది. ఆమ్కా ప్రాజెక్టుతో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యసాధనలో ఏపీ ముఖ్యపాత్ర పోషిస్తుంది. భారత రక్షణ రంగాన్ని ఆధునీకరించటంతో పాటు బలోపేతం చేయటంపై ప్రధాని దృష్టి సారించారు. ఆధునిక తరం స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేసేలా-ూవీజూ ప్రాజెక్టు ఏర్పాటు అవుతోంది. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటటంలో ఆపరేషన్ సింధూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణ. ఆపరేషన్ సింధూర్ లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారై, టెస్ట్ చేశారు.-ూవీజూ లాంటి ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు. రూ. 15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాజెక్టు వస్తుంది. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది. అత్యంత వేగంగా ఈ ప్రాజెక్టును సాకారం చేయటంలో రక్షణ శాఖ, కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాయి.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రోజుల వ్యవధిలోనే అమ్కా ప్రాజెక్టు సాకారం :** “కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగామని.. జెట్ స్పీడ్‌తో అనుమతులిచ్చామని సీఎం వివరించారు. ఏరోస్పేస్ రంగంలో కీలకమైన ఈ ప్రాజెక్టుతో పాటు మరికొన్ని డిఫెన్సు ప్రాజెక్టులు కూడా వస్తున్నాయి. భారత్ ఫోర్జ్, హెచ్ఎఫ్‌సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశాం. ఇటీవల యుద్ధాల్లో డ్రోన్లే కీలకంగా మారాయి. వ్యవసాయం నుంచి చాలా రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగింది. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. శ్రీహరికోట అంతరిక్ష శక్తి, నాగాయలంకలో క్షిపణిశక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నుంచి నౌకాదళ శక్తితో మొత్తం దేశానికే రక్షణ కవచంగా ఏపీ నిలుస్తుంది. కూటమి అధికారంలోకి వచ్చాకే రాయలసీమకు నీరిచ్చి లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నాం. రాయలసీమలో ఇనుప ఖనిజం, సున్నపురాయి లాంటి ఖనిజ వనరుల్ని సమర్థంగా వినియోగించుకుంటాం. కడప స్టీల్ ప్లాంటు 2027 డిసెంబరు నాటికి పూర్తి చేస్తాం. స్టీల్, సిమెంట్ ప్లాంట్లు, సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు సీమ కేంద్రంగా మారుతుంది. డిఫెన్స్, స్పేస్ , ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ లాంటి పరిశ్రమలతో రాయలసీమ రతనాల సీమగా మారుస్తాం. కొప్పర్తి పారిశ్రామిక నోడ్ ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా మారుతుంది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్, శ్రీహరి కోట సమీపంలో స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తాం. కియా పరిశ్రమ ఏటా 18 లక్షల కార్లు తయారు చేస్తోంది. కరవు సీమలో తయారైన కార్లు 80 దేశాల్లో తిరుగుతున్నాయి. రాయలసీమలోని ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాల విషయంలో సమస్య ఉత్పన్నం అయితే కేంద్రంతో మాట్లాడి మంత్రి లోకేష్ ఆ సమస్యను పరిష్కరించారని” సీఎం వెల్లడించారు.

**గతంలో కేజీఎఫ్ ఇప్పుడు జేజీఎఫ్ :** “త్వరలో కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ నుంచి బంగారం ఉత్పత్తి జరుగుతుంది. జీ+ఖీలో ఈ ఏడాది 600 కేజీల బంగారం ఉత్పత్తి అవుతుంది. రెండో ఏడాది 1,500 కిలోల బంగారం తయారవుతుంది. రానున్న రోజుల్లో బంగారం ఉత్పత్తికి ఏపీ కీలకంగా మారుతుంది. సమర్థవంతమైన నీటి నిర్వహణతో జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయి. అభివృద్ధిని బుల్లెట్ స్పీడ్ తో తీసుకెళ్తున్నాం. అవకాశాలు తెచ్చే బాధ్యత మాది. వాటిని అందిపుచ్చుకునే బాధ్యత యువతది. గత పాలనలో విధ్వంసం చేశారు. పరిశ్రమలు తరిమేశారు. సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేశారు.

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో మళ్లీ ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించాం. 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. వీటివల్ల 24 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. యువతకు ఇక్కడే ఉద్యోగాలు రావాలి, ఇతరులకూ ఇక్కడే ఉపాధి కల్పించేలా పరిశ్రమలు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి ప్రాజెక్టులు వచ్చాయి. రిలయన్స్, బీపీసీఎల్ లాంటి ప్రాజెక్టులు వస్తాయి.

విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు ఎకనామిక్ రీజియన్లలో పెట్టుబడులు వస్తాయి. చిప్ నుంచి షిప్ వరకూ మన దేశంలోనే తయారు కావాలని ప్రధాని మోదీ పిలుపు ఇచ్చారు.

ఏపీలో డిజైన్ చేయండి, పెట్టుబడులు పెట్టండి, ఉత్పత్తులు తయారు చేయండి అని పారిశ్రామిక వేత్తల్ని కోరుతున్నాను. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా ఏపీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం... వేగంగా అనుమతులు ఇస్తున్నాం. దేశానికి తిరుగులేని శక్తిగా రాయలసీమ, ఆంధ్రప్రదేశ్ తయారవుతాయి.” అని ముఖ్యమంత్రి వివరించారు.

**నాదేశం- నాబాధ్యత :** “పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం మనపై కూడా పడిందని...ఇంధనం, బంగారం కొనుగోలుతో విదేశీ మారక నిల్వలు తరిగిపోతున్నాయని సీఎం అన్నారు. దేశానికి ఆర్థిక భద్రత కూడా అత్యంత కీలకమని..ఇతర దేశాలు కూడా పొదుపు చర్యలు చేపట్టాయని తెలిపారు. ప్రధాని మోదీ ఇచ్చిన 7 అంశాలను ఆచరిద్దాం. పొదుపు చర్యల్లో భాగంగా కాన్వాయ్ లో వాహనాల సంఖ్యను తగ్గించుకున్నాం. దీనిపై ఓ కార్యాచరణను కూడా తీసుకువచ్చాం. వర్క్ ఫ్రమ్ హోమ్ లాంటి అంశాలను అమల్లోకి తీసుకు రావాలని కోరుతున్నాను. ప్రతీ భారతీయుడూ ప్రస్తుత సవాళ్లను అవకాశాలుగా మలచుకోవాలి. ప్రధాని మోదీ ఇచ్చిన పొదుపు ఉద్యమానికి ఏపీ సారథ్యం వహించాలని” ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**ఏపీ ఇక అడ్వాన్స్ డ్ ప్రదేశ్- రాజ్ నాథ్ సింగ్ :** ఆమ్కా ప్రాజెక్టు ఏపీ సహా దేశ రక్షణలో ఓ చారిత్రాత్మక అధ్యాయాన్ని జోడిస్తోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజ కంపెనీలతో పాటు రక్షణ రంగ పరిశ్రమల్ని ఆకర్షిస్తున్న ఏపీ పేరు అడ్వాన్స్ ప్రదేశ్ అని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. 5 జనరేషన్ ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల్ని తయారు చేస్తున్న రాయలసీమను మిలటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్సుగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. రూ. 15 వేల కోట్ల విలువైన పెట్టుబడితో ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఆధునిక ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఇలాంటి ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రాలు కేవలం కొద్దిదేశాల వద్ద మాత్రమే ఉన్నాయని.. ఇప్పుడు భారత్ కూడా ఆ సరసన చేరిందని అన్నారు. అమ్కా ప్రాజెక్టుతో తయారైన ఆధునిక యుద్ధ విమానాలు మన రక్షణ శక్తిని చాటేలా మన గగనశక్తిని చాటేలా పుట్టపర్తి నుంచి టేకాఫ్ అవుతాయని కేంద్ర మంత్రి వివరించారు. ఆ తరహా యుద్ధ విమానాలను పుట్టపర్తి నుంచి తయారు చేయబోతున్నామని తెలిపారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కూడా రూ. 480 కోట్లతో ఆధునిక అటానమస్ అండర్ వాటర్ వ్యవస్థలను, టార్పెడోలను ఉత్పత్తి చేస్తుందన్నారు. ఇప్పటి వరకూ దిగుమతి చేసుకుంటున్న చాలా పరికరాలను కూడా స్వదేశీయంగా తయారు చేసుకోగలమని చెప్పారు.

**7 సంస్థలతో ఒప్పందాలులి :** అంతకు ముందు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు సమక్షంలో 7 సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. రూ. 4460 కోట్ల పెట్టుబడులు, 6400 మందికి ఉద్యోగాలు కల్పించేలా ఈ ఒప్పందాలు కుదిరాయి. భారత్ ఫోర్జ్, రఘువంశీ మెషీన్ టూల్స్ , సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ , ఎన్ఐబీఈ గ్రూప్, పీఎంటీ డిఫెన్స్, చక్రవ్యూహ్ డైనమిక్స్, ఇండస్ బ్రిడ్జ్ వెంచర్స్ సంస్థలు ఈ ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు ఆమ్కా ప్రాజెక్టులో నిర్మితం కానున్న అడ్వాన్స్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ నమూనాతో పాటు భారత్ డైనమిక్స్ సహా వేర్వేరు సంస్థలు ఏర్పాటు చేసిన మిస్సైళ్లు, హ్యాండ్ గ్రెనేడ్ లు, టార్పెడో నమూనాలు, ఆధునిక తుపాకుల ప్రదర్శనను కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి సీఎం తిలకించారు. శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఏపీ సలహాదారు సతీష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు

పారదర్శకత, నాణ్యతకు పెద్దపీట వేస్తూ ఎక్సైజ్ విధానం
ఎక్సైజ్ శాఖలో వినూత్న మార్పులకు శ్రీకారం
ప్రజల ఆరోగ్యానికీ పెద్దపీట... పెరిగిన ఆదాయం
మద్యం నాణ్యతపై ల్యాబుల్లో పెద్ద ఎత్తున పరీక్షలు
ట్రాక్ అండ్ ట్రేస్, ఎక్సైజ్ సురక్ష యాప్‌లతో పారదర్శకత
అవినీతికి తావు లేకుండా కలెక్టర్ల ఆధ్వర్యంలో షాపుల కేటాయింపు
ఎన్నికల హామీ మేరకు కల్లుగీత కార్మికులకు 10శాతం షాపులు
23 నెలల పాలనలో ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు
ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనపై పూర్తి ఫోకస్ పెట్టి గాడిలో పెట్టిన సీఎం చంద్రబాబు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రెండేళ్ల క్రితం ఏపీలో మద్యం అంటే భయం... అనుమానం... అసంతృప్తి.... దోపిడీ. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. అదే ఎక్సైజ్ శాఖలో పారదర్శకత, నాణ్యత, టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ... ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ అనేక సంస్కరణలతో ఎక్సైజ్ శాఖ గాడిలో పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే సంస్కరణలు తీసుకురావాలని భావించిన శాఖల్లో ఎక్సైజ్ శాఖ ప్రధానంగా ఉంది. దీంతో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనపై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఆ దిశగా ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంది. రాజుదీను రద్దు చేసి ఎక్సైజ్ శాఖ మొత్తాన్ని ఏకీకృతం చేసింది. ఎక్సైజ్ శాఖలో చోటు చేసుకున్న మద్యం కుంభకోణంపై శ్వేత పత్రాన్ని ముఖ్యమంత్రి విడుదల చేశారు. గతంలో అమలు చేసిన ఆన్ లైన్ ఆర్డర్ ఫర్ సప్లై విధానాన్ని ఎక్సైజ్ శాఖ తీసుకొచ్చింది. ఐజీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ూ×ు ఏర్పాటు చేసి అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశాలిచ్చింది. నూతన మద్యం పాలసీ (2024-2026) ప్రకటించి లాటరీ ద్వారా ప్రైవేటు వ్యక్తులకు మద్యం షాపులు కేటాయించారు. పారదర్శకమైన విధానాల ఫలితంగా దాదాపు 90 వేల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి రూ. 1800 కోట్ల ఆదాయం సమకూరింది. 10 శాతం మేర షాపులు అంటే... 354 దుకాణాలను కల్లుగీత కార్మికులకు కేటాయించారు. గత ప్రభుత్వ హయాంలో ARET పేరుతో ప్రజలపై భారం మోపారు. ఆ భారాన్ని తగ్గిస్తూ-ూ=జుని ప్రభుత్వం రద్దు చేసింది. గతంలో మద్యం షాపుల్లో డిజిటల్ లావాదేవీలు 0.6 శాతం మాత్రమే ఉంటే ప్రస్తుతం 45శాతానికి చేర్చడం ద్వారా పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యమిచ్చింది ఎక్సైజ్ శాఖ.

**అందుబాటులోకి ప్రీమియం బ్రాండ్లు.. :** అన్ని బ్రాండ్లకు పారదర్శకంగా అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా టెండర్ కమిటీ ఏర్పాటు చేశారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎక్సైజ్ శాఖ అవకాశం కల్పిస్తోంది. అంతర్జాతీయ బ్రాండ్లను కూడా అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 11 ప్రీమియం స్టోర్‌లను ఏర్పాటు చేసింది ఎక్సైజ్ శాఖ. నాటు సారా, కల్తీ మద్యం వైపు ఎవరూ వెళ్లకుండా చేయడం లక్ష్యంగా రూ. 99 బ్రాండ్ అందుబాటులోకి వచ్చింది. కూటమి ప్రభుత్వ హయాంలో పారదర్శకమైన విధానం అమలు చేయడం, జాతీయ, అంతర్జాతీయ, ప్రీమియం బ్రాండ్లు అందుబాటులోకి తీసుకురావడం, పొరుగు రాష్ట్రాలతో సమానంగా ధరలు ఉండడంతో అక్రమ రవాణా దాదాపు నిలిచిపోయిందనే చెప్పాలి. ఫలితంగా 2024-25లో రూ. 28,846 కోట్లు, 2025-26లో రూ. 29,042 కోట్ల మేర ఎక్సైజ్ రెవెన్యూ వచ్చింది. మద్యం షాపుల నుండి బార్‌లకు మద్యం అక్రమ రవాణా నివారించేలా బార్‌లలో కూడా ఎమ్మార్పీ విధానాన్ని అవలంభించేలా చర్యలు తీసుకుంది కూటమి ప్రభుత్వం. డిస్టిలరీల నుంచి షాపుల వరకు ప్రతి మద్యం బాటిల్ ట్రాక్ అండ్ ట్రేస్ విధానంలో పర్యవేక్షించేలా ఎక్సైజ్ శాఖ జాగ్రత్తలు తీసుకుంది.

**13 రకాల పరీక్షలు... 30 వేల శాంపిళ్ల టెస్టులు :** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి మద్యం బ్యాచ్‌ను 13 రకాలైన పరీక్షలు నిర్వహించిన అనంతరమే మార్కెట్లోకి వెళ్లేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టారు. అందుకోసం విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, చిత్తూరు, కర్నూలులో అత్యాధునిక ల్యాబరేటరీలను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. గతంలో ఏటా సగటున 14 వేల పరీక్షలు మాత్రమే నిర్వహిస్తే, ప్రస్తుతం ప్రతి నెల సగటున 30 వేల పరీక్షలు చేస్తూ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంటోంది. గంజాయి నిర్మూలన కోసం ఈగిల్ టీమ్స్ ఏర్పాటు చేయడం... మద్యం ఆదాయంలో 2 శాతం బడ్జెట్ ఈగిల్ వ్యవస్థకు కేటాయించడం వంటి చర్యలు ఎక్సైజ్ శాఖ చేపడుతోంది. ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం వినియోగదారులు ఎవరైనా, ఎక్కడైనా బాటిళ్లను స్కాన్ చేసే అవకాశం కల్పించారు. మద్యం బాటిళ్ల తయారీ నుంచి షాపుకు వచ్చే వరకు ప్రతి సమాచారం తెలుసుకునే వెసులుబాటును ఎక్సైజ్ శాఖ కల్పించింది. ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా మద్యం షాపుల్లోని సీసీ కెమెరాలన్నింటినీ అనుసంధానించి ఏ షాపును ఎప్పుడు తెరుస్తున్నారు, ఎప్పుడు మూస్తున్నారోననే అంశంపై నిరంతరం మానిటర్ చేస్తున్నారు.

**ఎక్సైజ్ వ్యవస్థను హైజాక్ చేసిన నాటి ప్రభుత్వం :** రాష్ట్రంలో దశలవారీగా సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు చేస్తామని... మద్యం విక్రయాలను కేవలం ఫైవ్ స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తామని 2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక మద్యం నిర్మూలన కాదు నియంత్రణ అన్నారు. తర్వాత ప్రభుత్వ మద్యం షాపులు అన్నారు. అప్పటి వరకు ఉన్న మద్యం బ్రాండ్లను నాటి ప్రభుత్వ పెద్దల సూచనల మేరకు తొలగించారు. ప్రపంచంలో ఎక్కడా లేని, ఎప్పుడూ కనీ వినీ ఎరుగని బూం బూం, ప్రెసిడెంట్ మెడల్ లాంటి బ్రాండ్లు తీసుకొచ్చారు. వినియోగదారుడు తనకు నచ్చిన బ్రాండ్ కాకుండా.. తాము అమ్మే బ్రాండ్ తాగాల్సిందే అనే పరిస్థితి తీసుకొచ్చి ఎక్సైజ్ వ్యవస్థ మొత్తాన్ని నాటి ప్రభుత్వ పెద్దలు హైజాక్ చేశారు. కల్తీ, నకిలీ మద్యాన్ని ప్రభుత్వ షాపుల్లోనే అమ్మారు. చిన్న బడ్డీ కొట్టులో డిజిటల్ పేమెంట్ అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో కూడా ఏ మద్యం షాపులోనూ డిజిటల్ లావాదేవీలను గత ప్రభుత్వం జరగనివ్వలేదు. గత ప్రభుత్వ హయాంలో 99.38 శాతం లావాదేవీలు క్యాష్ అండ్ క్యారీ విధానంలోనే జరిగాయని లెక్కలు చెబుతున్నాయి. నాడు నాణ్యమైన మద్యం అందుబాటులో లేకపోవడం, ధరలు భారీగా ఉండడంతో తమిళనాడు, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా అడ్డగోలుగా పెరిగింది. మద్యం అక్రమాలను ఎవరూ అడ్డుకోవడానికి వీల్లేదు అన్నట్లు ఎక్సైజ్ శాఖను విడగొట్టి సరైన నిఘా లేకుండా చేశారు. ఒక్కో మద్యం బ్రాండు సరఫరాపై కేసుకు అనధికారికంగా డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలున్నాయి. మద్యం తయారీ సంస్థల నుంచి, బీర్ తయారీ కంపెనీల నుంచి కోట్లాది రూపాయలు దోచుకున్నారని దర్యాప్తు సంస్థలు సైతం నిర్ధారించిన పరిస్థితి. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 76% మంది మహిళలు మానసిక, శారీరక, లైంగిక వేధింపులకు గురయ్యారు. 2019తో పోలిస్తే 2023 నాటికి 52 శాతం లివర్ సమస్యలు, 54 శాతం కిడ్నీ సమస్యలు పెరిగాయి. గుంటూరు జీజీహెచ్‌లో ఉండే డీ అడిక్షన్ కేంద్రంలో 2019 నాటికి 343 కేసులు ఉంటే.. 2023 నాటికి ఏకంగా 4913కి పెరిగారు. ఇలాంటి పరిస్థితులకు చెక్ చెప్పేలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంది. ప్రజారోగ్య రక్షణకు పెద్ద పీట వేసింది.


**ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం..: ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రెండేళ్ల కాలంలో ఎక్సైజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్సైజ్ శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వివరించారు. ప్రజలకు నాణ్యమైన మద్యం అందించే లక్ష్యంతో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. గతంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని... కానీ నేడు ప్రతి డిస్టిలరీలో తయారయ్యే మద్యాన్ని జుచీూ నుంచి డిస్టిలింగ్, బాటిలింగ్ వంటి పలు దశల్లో పరీక్షించడమే కాకుండా.. మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే బ్రాండ్ మిక్సింగ్ వంటి ఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వంలో డిజిటల్ లావాదేవీలు 1శాతం మేర కూడా లేదని... కానీ నేడు 40 శాతానికి పైగా డిటిటల్ లావాదేవీలు నిర్వహిస్తుండమనేది ప్రభుత్వ, ఎక్సైజ్ శాఖ పారదర్శకతకు నిదర్శనమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

10

# పోలవరం మనందరి బాధ్యత

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** పోలవరం నిర్వాసితులకు రూ. 306.61 కోట్ల పరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని సీఎం నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆర్ అండ్ ఆర్ కాలనీల ఇళ్ల తాళాలను కూడా పంపిణీ చేశారు.




ఇళ్ల పట్టాల కోసం 62.05 ఎకరాలు, ల్యాండ్ టు ల్యాండ్ కింద 520.02 ఎకరాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగోసారి నిర్వాసితులకు పరిహారం అందించినట్లు తెలిపారు. గత ఏడాది సంక్రాంతి, దీపావళి, ఈ ఏడాది ఉగాది సందర్భంగా ఇప్పటికే మూడు విడతల్లో పరిహారం అందించగా, కాటన్ జయంతి సందర్భంగా నాలుగో విడత పంపిణీ చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 29,936 మంది నిర్వాసితులకు సుమారు రూ. 2,250 కోట్ల పరిహారం చెల్లించినట్లు వెల్లడించారు. సమావేశంలో పోలవరం నిర్వాసితులతో ముఖ్య మంత్రి ముఖాముఖి నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, పరిహారం చెల్లింపులపై తమకు నమ్మకం కలిగిందని నిర్వాసితులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని, వరదల సమయంలో సహాయక చర్యలు సరిగా చేపట్టలేదని సీఎంకు వివరించారు. హౌస్ హోల్డింగ్ మ్యాపింగ్‌లో కూడా నిర్లక్ష్యం జరిగిందని ముంపు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తోందన్నారు. ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకూడదనేదే తమ లక్ష్యమన్నారు. నిర్వాసితులకు ఇబ్బందులు లేకుండా చేయడానికే పోలవరం జిల్లా ఏర్పాటు చేశామని తెలిపారు. పోలవరం, రంపచోడవరం గిరిజన నియోజకవర్గాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, టెక్నాలజీ అనుసంధానంతో ప్రతి కుటుంబ ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గోదావరి-కావేరి, గంగా-కావేరి నదుల అనుసంధానం తన కల అని పేర్కొన్నారు. 2019 తర్వాత కూడా తమ ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం ప్రాజెక్టు 2020కే పూర్తయ్యేదని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాజెక్టు తీవ్రంగా దెబ్బతిన్నదని విమర్శించారు. అధికారులను, కాంట్రాక్టర్లను మార్చి ప్రాజెక్టును నాశనం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ప్రాజెక్టును మళ్లీ గాడిలో పెట్టామని, 2027 పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు.

# ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో చెప్పిన విధంగా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ఇది యువ నాయకుడు, మంత్రి లోకేశ్ చిత్తశుద్ధి, కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. గత 5 ఏళ్ళు జగన్ నిరుద్యోగుల్ని నమ్మించి మోసం చేశారు. నాడు జగన్ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకపోగా, రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు తరిమేసి యువతను రోడ్డున పడేశారు. నేడు యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న
సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్ఫూర్తి అభినందనీయమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# బి కె పాలెంలో కిశోర వికాసం



కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):కిశోర వికాసం సమ్మర్ 2026 లో భాగంగా కాకుమాను మండలం పరిధిలో బి కె పాలెం గ్రామంలో పాంద్రపాడు సెక్టార్ సుపర్ వైజర్ ప్రేమలత అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం, హెచ్ ఐ వి గూర్చి అవగాహనా కల్పించారు. కిశోర బాలికలు (11-18) సఖి గ్రూప్ గా బాలురను యువ గ్రూప్ గా విడివిడిగా రెండు బృందాలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ జీజీహెచ్‌లోని ఘటనపై మంత్రి సత్యకుమార్ ఆగ్రహం



- **బాధ్యులపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని డీఎంఈకి ఆదేశాలు**

విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) : విజయవాడ కొత్త సర్వజనాసుపత్రి(న్యూ జీజీహెచ్ )లో ఓ రోగికి శస్త్రచికిత్స అనంతరం తొలగించిన కాలి భాగాన్ని కుక్క నోట కరుచుకుని బయట తిరిగిన ఘటనలో ఉద్యోగుల బాధ్యతారాహిత్యంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. రోగులను ఆందోళనకు గురిచేసిన ఈ ఘటనపై విచారణ జరిపి, విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్, సెక్యూరిటీ, పర్యవేక్షణ అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రాధికారెడ్డిని ఆదేశించారు. ఈ ఘటనపై లోతుగా విచారణ జరిపి, నివేదిక పంపాలని కూడా స్పష్టంచేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ఆసుపత్రుల సూపరింటెండెంట్లను అప్రమత్తం చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో కుక్కల సంచారం లేకుండా చూడాలని, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.

# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం చేయాలి



- **అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు**
- **జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి హెలిప్యాడ్ నుంచి సభావేదిక వరకు రూట్ మ్యాప్ స్వయంగా పరిశీలన**

నరసన్న పేట(జర్నలిస్ట్ ఫైల్) : శ్రీకాకుళం జిల్లాలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు క్షేత్రస్థాయిలో అధికారులను అప్రమత్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తితో కలిసి ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లు స్వయంగా నరసన్నపేటలో పరిశీలించారు, సభా కార్యక్రమాలు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో పర్యటన విజయవంతం చేయాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు రానున్న నేపథ్యంలో, నరసన్నపేట సమీపంలోని తామరాపల్లి హెలిప్యాడ్, ముఖ్య మంత్రి సభకు ప్రతిపాదించిన స్థలాన్ని మంత్రి అచ్చెన్నాయుడు గారు స్వయంగా పరిశీలించారు. ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు, ప్రత్యామ్నాయ మార్గాల రూపకల్పన చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం మైదానాలను తక్షణమే చదును చేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సత్యవరం కూడలి వద్ద వ్యర్థాల నిర్వహణ (చెత్త నుంచి సంపద) కేంద్రం, ప్లాస్టిక్ గ్రేడింగ్ కేంద్రాన్ని సందర్శించారు. జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, ముఖ్యమంత్రి పర్యటనకు పక్కా రూట్ మ్యాప్ రూపొందించాలని, వీఐపీల ప్రొటోకాల్ మరియు భద్రతా ఏర్పాట్ల విషయంలో రాజీ పడవద్దని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.
**రూట్ మ్యాప్ ఖరారు.. సామాన్యులకు అసౌకర్యం కలగవద్దు :** ముఖ్యమంత్రి రాక సందర్భంగా నరసన్నపేట, పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా, రవాణా ఏర్పాట్లపై మంత్రి వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానిక ప్రజలకు, సామాన్య ప్రయాణికులకు ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా సీఎం హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభావేదిక వద్దకు చేరుకునే కీలకమైన రూట్ మ్యాప్‌ను ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రద్దీ నియంత్రణకు ముందస్తుగానే బారికేడ్లు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయడానికి మైదానాలను తక్షణమే చదును చేయాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలలో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవోలు, డీఎస్పీ, ఇతర పోలీస్, రెవెన్యూశాఖల అధికారులు , తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఒంటరిగా వెళ్లి దెబ్బతిన్నాం




(మొదటి పేజీ తరువాయి)

ఒంటరిగా వెళ్లి దెబ్బతిన్నాం: 2024లో మనం ఒంటరిగా వెళ్తే బాగుండేదని కొందరు నాయకులు అంటున్నారని సభలో పవన్ ప్రస్తావించారు. అయితే అప్పట్లో చంద్రబాబు వంటి నాయకుడినే జైల్లో పెట్టిన విషయం గుర్తు చేశారు. ఇంకోసారి వైఎస్సార్సీపీ వస్తే ఎవరినీ బతకనిచ్చేవారు కాదని అన్నారు. అందుకే చంద్రబాబు బయటకు రావాలని బలంగా కోరుకోవటంతో పాటు పొత్తు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. పొత్తులో ఇబ్బందులు ఉన్నాయని చిన్నచిన్న సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. అయితే జనసైనికుల ఆత్మగౌరవానికి ఇబ్బంది రానీయనని స్పష్టం చేసారు. తాను త్రికరణశుద్ధితో మద్దతు ఇచ్చానని, అవతలి వైపు నుంచి కూడా అదే కోరుకుంటానన్నారు.
ఎన్నో ఆటుపోట్లు తట్టుకుంటేనే పార్టీని నడపగలమని అన్నారు. పక్క రాష్ట్రంలో ఒకరు పార్టీ పెట్టి సీఎం అయ్యారని, తాను కూడా అలా వెళ్తే బాగుండేదని అనేక మంది సలహాలు ఇస్తున్నారని కానీ ఏపీలో పరిస్థితులు వేరనే విషయాన్ని వాళ్లు తెలుసుకోవాలని వ్యాఖ్యానించారు. ఒంటరిగా వెళ్లి దెబ్బతిన్నామని తాను రెండు చోట్లా ఓడిపోయానని చెప్పారు. జనసేన పార్టీకి మూలస్తంభం కార్యకర్తలేనని కుటుంబం నడిపే పార్టీగా ఉండకూడదని కోరుకుంటున్నానని పవన్ అన్నారు. సైనస్ సమస్యతో పాటు భుజం నొప్పి కారణంగా ఇబ్బందులు పడినట్లు పవన్ తెలిపారు.
సనాతన ధర్మం నాశనం చేయడం సాధ్యం కాదన్న పవన్: సాధ్యం కాద సహనంతో జీవించే సనాతన ధర్మాన్ని నలిపేస్తాం, నాశనం చేస్తామంటే సాధ్యం కాదని ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. కాలానుగుణంగా సనాతన ధర్మంలోని తప్పుల్ని సరిచేసుని ముందుకు వెళు_న్నామని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో హిందువుల ఓట్ల కోసం మౌనంగా ఉండి గెలిచాక ధర్మాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడతారని తమిళనాడు నేతలనుద్దేశించి వ్యాఖ్యానించారు. భారతదేశ భావజాలాన్ని మార్చాలనుకోవటం హిమాలయాన్ని రాయితో కొట్టడం లాంటిదన్నారు. పండుగలప్పుడు మైకులు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, వినాకయ చవితి పండుగకు సినిమా పాటలు పెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఓట్ల కోసం జనసేన పార్టీ తమ రాజకీయాలు చేయదని స్పష్టం చేశారు. గల్ఫ్ దేశంలో చిక్కుకుపోయిన ముస్లిం మహిళను క్షేమంగా రాష్ట్రానికి తెచ్చానని, మతం గురించి ఆలోచిస్తే అలా ఎందుకు చేస్తానని ప్రశ్నించారు. ఎవరి దైవాన్ని వారు ఆరాధించి ఇతర మతాల్ని గౌరవించాలని, అలా చేస్తే మత ఘర్షణలు తలెత్తవని చెప్పారు. కులాలు, మతాల ప్రస్తావన లేకుండా రాజకీయాలు చేయలేని పరిస్థితి ఉందన్నారు. కొంతమంది నాస్తికులమని చెబుతారు కానీ కులాన్ని మాత్రం వదులుకోరని వ్యాఖ్యానించారు.
దేశం గురించి మనం గొంతెత్తకపోతే ఎలా? అదే విధంగా కులాల వారీగా స్కూళు_, హాస్టళ్లు పెట్టి కులాన్ని తీసేసి మాట్లాడాలంటే ఎలాగని ప్రశ్నించారు. తాను ఓ కులంలో పుట్టినంత మాత్రాన అదే కులానికి పరిమితం కానని, ఒక కులానికి, ప్రాంతానికి పరిమితం చేయాలని ప్రయత్నించే వారి కుట్రలు చెల్లవని స్పష్టం చేశారు. రంగా కోసం గొంతు చించుకుంటున్న వారు అప్పుడు ఎందుకు కాపాడుకోలేకపోయారని ప్రశ్నించారు. తనను కాపు కులం మొత్తం అభిమానిస్తే రెండు చోట్ల ఎందుకు ఓడిపోతానన్నారు. డబ్బు, బలవంతంగా చేసే మతమార్పిడులు వద్దని స్పష్టం చేశారు. పర్షియన్లు ఈ దేశానికి వచ్చినప్పుడు పాలల్లో పంచదారలో కలిసిపోతామని చెప్పారని, ఇతర దేశాల ముస్లింల కోసం శ్రీకృష్ణదేవరాయలు మసీదులు నిర్మించి ఇచ్చారని గుర్తు చేశారు. ఇరాన్?లో ఓ నాయకుడు చనిపోతే మచిలిపట్నం, గుంటూరులో ర్యాలీలు జరిగాయని, క్యూబా అధ్యక్షుడిని అమెరికా ఎత్తుకుపోతే ఇక్కడ వామపక్ష నేతలు ఖండించారని, అలాంటప్పుడు మన దేశం గురించి మనం గొంతెత్తకపోతే ఎలాగని ప్రశ్నించారు.

# పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సత్కారం



నరసరావుపేట (జర్నలిస్ట్ ఫైల్) : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు 550కి పైగా మార్కులు సాధించిన 82 మంది విద్యార్థులను నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నరసరావుపేటలోని కపిలవాయి విజయకుమార్ లక్ష్మీ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా డీఈఓ రామారావు అధ్యక్షత వహించారు.
మాజీ ఎమ్మెల్సీ డా. ఏ.ఎస్. రామకృష్ణ అతిథిగా పాల్గొని విద్యార్థులను దీవించడంతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవయరాయలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా, బీజేపీ నాయకుడు రాము, విద్యాసంస్థల అధినేతలు శేషగిరి, మాణికొండ, లక్ష్మి, ఎన్‌టీఏ, ఎస్‌టీయూ, ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. సుమారు 500 మంది హాజరైన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.


# హైబ్రిడ్ మోడ్‌లో మహానాడు



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :నెల్లూరులో నిర్వహించాల్సిన టిడిపి మహానాడు రద్దయ్యింది. ఈ నెల 27, 28 తేదీల్లో టిడిపి కార్యాలయంలోనే నిర్వహించాలని ఆ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రిడ్ మోడ్‌లో మహానాడు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహానాడును ఈసారి హైబ్రిడ్ మోడ్‌లో జరపాలని పార్టీ నిర్ణయించిందని శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పశ్చిమాసియా యుద్ధం, ప్రస్తుతం దేశంలో ఉన్న చమురు సంక్షోభం ప్రభావం దృష్ట్యా బాధ్యతగా వ్యవహరించాలని జాతీయ అధ్యక్షులు భావించారని తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఈ నెల 27, 28 తేదీల్లో హైబ్రిడ్ మోడ్‌లో జరిగే మహానాడులో పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,848 క్లస్టర్ల వద్ద స్క్రీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కో క్లస్టర్ దగ్గర సుమారు 500 మంది కార్యకర్తలు వీక్షించేలా ఏర్పాట్లు ఉంటాయని వివరించారు. మే 18, 19, 20 తేదీల్లో జరగాల్సిన అసెంబ్లీ నియోజకవర్గ మినీ మహానాడులు, 23, 24 తేదీల్లోని పార్లమెంట్ స్థాయి మహానాడులను కూడా రద్దు చేస్తున్నామని వెల్లడించారు. పొదుపు చర్యల్లో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతించాలని కోరారు.
**వర్చువల్ గా మహానాడు వినూత్న నిర్ణయం : మంత్రి కె అచ్చెన్నాయుడు**
మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం దూరదృష్టికి నిదర్శనమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రజాధనం, పార్టీ వనరుల వినియోగంలో పొదుపు పాటిస్తూ, సాంకేతికతను సమర్థంగా వినియోగించాలనే సిఎం ఆలోచన ప్రతి కార్యకర్తకూ ఆదర్శమని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువత, టెక్నాలజీ, పార్టీ వ్యవస్థలను సమన్వయం చేస్తూ మహానాడును డిజిటల్ స్థాయిలో విజయవంతం చేయడానికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయమన్నారు. అమరావతి బ్యూరో : నెల్లూరులో నిర్వహించాల్సిన టిడిపి మహానాడు రద్దయ్యింది. ఈ నెల 27, 28 తేదీల్లో టిడిపి కార్యాలయంలోనే నిర్వహించాలని ఆ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రిడ్ మోడ్‌లో మహానాడు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహానాడును ఈసారి హైబ్రిడ్ మోడ్‌లో జరపాలని పార్టీ నిర్ణయించిందని శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పశ్చిమాసియా యుద్ధం, ప్రస్తుతం దేశంలో ఉన్న చమురు సంక్షోభం ప్రభావం దృష్ట్యా బాధ్యతగా వ్యవహరించాలని జాతీయ అధ్యక్షులు భావించారని తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఈ నెల 27, 28 తేదీల్లో హైబ్రిడ్ మోడ్‌లో జరిగే మహానాడులో పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,848 క్లస్టర్ల వద్ద స్క్రీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కోక్లస్టర్ దగ్గర సుమారు 500 మంది కార్యకర్తలు వీక్షించేలా ఏర్పాట్లు ఉంటాయని వివరించారు. మే 18, 19, 20 తేదీల్లో జరగాల్సిన అసెంబ్లీ నియోజకవర్గ మినీ మహానాడులు, 23, 24 తేదీల్లోని పార్లమెంట్ స్థాయి మహానాడులను కూడా రద్దు చేస్తున్నామని వెల్లడించారు. పొదుపు చర్యల్లో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతించాలని కోరారు.
మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం దూరదృష్టికి నిదర్శనమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.
ప్రజాధనం, పార్టీ వనరుల వినియోగంలో పొదుపు పాటిస్తూ, సాంకేతికతను సమర్థంగా వినియోగించాలనే సిఎం ఆలోచన ప్రతి కార్యకర్తకూ ఆదర్శమని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువత, టెక్నాలజీ, పార్టీ వ్యవస్థలను సమన్వయం చేస్తూ మహానాడును డిజిటల్ స్థాయిలో విజయవంతం చేయడానికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయమన్నారు.

# పెట్రోలులో ఇథనాల్ మిశ్రమం పెంచాలని కోరుతూ కేంద్రానికి లేఖ

- **ఏపీలోని మొక్కజొన్న రైతులకు మేలు జరుగుతుందన్న సీఎంలి**
- **కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురితో ఫోన్ లో మాట్లాడిన సీఎం**
- **చమురు దిగుమతుల భారం తగ్గేలా ఇథనాల్ మిశ్రమంపై సీఎం చంద్రబాబు సూచనలు**



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : చమురు దిగుమతులపై భారం తగ్గేలా ఇథనాల్ మిశ్రమం పై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోమారు కేంద్రంతో మాట్లాడారు. ఈ వ్యవహారంపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురితో ముఖ్యమంత్రి ఇవాళ ఫోన్ లో మాట్లాడారు. ప్రస్తుతం అమలులో ఉన్న 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని 40 శాతానికి పెంచేలా చూడాలని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిని కోరారు. బ్రెజిల్ లాంటి దేశాల్లో ఇథనాల్ మిశ్రమం అత్యధిక స్థాయిలో ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఇథనాల్ మిశ్రమం పెరిగితే భారతదేశం పెట్రోలియం దిగుమతులపై ఆధారపడటం తగ్గి విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని సీఎం వివరించారు. ఇప్పటికే దీనిపై కేంద్రానికి ఓ లేఖ రాసినట్టు సీఎం తెలిపారు. ఇథనాల్ మిశ్రమం పెంపు నిర్ణయాన్ని వేగంగా అమలు చేయాలని సీఎం కోరారు. కేంద్రం చేపట్టే ఈ చర్యల వల్ల చమురు దిగుమతులు తగ్గి దేశ ఇంధన భద్రత పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే ఇథనాల్ మిశ్రమం వల్ల రూ. 1.1 లక్షల కోట్ల మేర విదేశీ మారక ద్రవ్యం ఆదా అయ్యిందని వివరించారు. అలాగే 500 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గాయని స్పష్టం చేశారు. ఇథనాల్ తయారీ వల్ల చెరకు, మొక్కజొన్న రైతులకు అదనపు ఆదాయం కూడా చేకూరుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలియచేశారు. ఇప్పటికే రైతులకు రూ. 87,558 కోట్ల ఆదాయం వచ్చిందని స్పష్టం చేశారు. ఏపీలో పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతున్న మొక్క జొన్న పంటకు కేంద్రం తీసుకునే నిర్ణయం వల్ల మేలు జరుగుతుందని అన్నారు. మొక్క జొన్న ఇథనాల్ ఉత్పత్తిలో ముఖ్యమైన ముడి వనరు కావటంతో డిమాండ్ కూడా గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. క్వింటాలు మొక్క జొన్నకు కనీస మద్దతు ధరగా రూ. 2400 ను కేంద్రం నిర్ణయించినా ఆ ధరకు కొనుగోలు జరగకపోవటంతో బహిరంగ మార్కెట్ లో దీని ధర రూ. 1700 నుంచి 1800కు పడిపోయిందని సీఎం వివరించారు. మొక్క జొన్న రైతుల ప్రయోజనాలు కాపాడేలా కేంద్రం త్వరితగతిన ఇథనాల్ మిశ్రమ శాతాన్ని పెంచే నిర్ణయం తీసుకోవాలని సీఎం కోరారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోనూ సీఎం చంద్రబాబు ఈ అంశాన్ని ప్రస్తావించారు.

# సైకిల్‌పై సీఎం క్యాంపు కార్యాలయానికి మంత్రి నిమ్మల



- **'నో వెహికల్ డే'లో భాగంగా 10 కి.మీ ప్రయాణం**
- **ప్రధాని మోదీ పిలుపు మేరకు ఇంధన పొదుపు అవసరం : నిమ్మల**

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : 'నో వెహికల్ డే' సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వరకు సైకిల్‌పై ప్రయాణించారు. మండుటెండను లెక్కచేయకుండా దాదాపు 10 కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుకుంటూ ఆయన సమావేశానికి హాజరయ్యారు.
పోలవరం నిర్వాసితులకు రూ. 307 కోట్ల పరిహారం, పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి నిమ్మల సైకిల్‌పై సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నిర్వాసితులకు పరిహారం, పట్టాల పంపిణీ జరగనుంది.
ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్, విద్యుత్ వినియోగాన్ని తగ్గించి పొదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్, భావితరాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.
తన వంతు బాధ్యతగా కాన్వాయ్‌ను పక్కనపెట్టి సైకిల్‌పై సమావేశానికి వచ్చానని తెలిపారు. ప్రధాని మోదీ ఇచ్చిన పొదుపు పిలుపును కొందరు వైసీపీ నాయకులు అవహేళనగా మాట్లాడటం బాధాకరమని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు.

# చేబ్రోలు మండలంలో డయేరియా కేసులపై అప్రమత్తమైన ప్రభుత్వం



- **బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం**

గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలోని కొత్తరెడ్డిపాలెం గ్రామ పాతపల్లె హామ్లెట్‌లో నమోదైన డయేరియా కేసులపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు.
కలుషిత ఆహారం తీసుకోవడం కారణంగా ఆక్యూట్ డయేరియల్ డిసీజ్ (ఏడీడీ) కింద 38 కేసులు నమోదైనట్లు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి మంత్రికి వివరించారు. బాధితుల్లో ముగ్గురిని తొలుత చేబ్రోలు పీహెచ్‌సీకి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం తెనాలి జిల్లా ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. మిగిలిన వారికి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స అందిస్తున్నామని, అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు.
ప్రాథమిక విచారణలో కలుషిత ఆహారమే డయేరియా వ్యాప్తికి ప్రధాన కారణంగా గుర్తించినట్లు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వెల్లడించారు. గ్రామంలో 24 గంటల వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, నీరు మరియు మల నమూనాలను ప్రయోగశాల పరీక్షల కోసం సేకరిస్తున్నామని తెలిపారు. సీనియర్ అధికారులు గ్రామంలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు మంత్రికి వివరించారు. బాధితులకు అవసరమైన అన్ని వైద్య సేవలు తక్షణమే అందించాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు.

# సుప్రీంకోర్టు పొదుపు చర్యలు

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు (సోమ, శుక్రవారం) పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది.
కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్‌ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్-ఫ్రం-హోమ్‌కు అనుమతించాలని సూచించింది.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మందమర్రి టౌన్ :** 2026-27 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్‌లోని బేగంపేటలో గల హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలలో 1వ తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్ కులములకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు జిల్లా నివాసులై ఉండి జూన్ 1, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా మీసేవ/ మున్సిపల్ కార్పొరేషన్/ తహసిల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, జనన తేదీ, నివాస ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేసి ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని, జూన్ 1వ తేదీన డ్రా పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ కార్యాలయంలో పనివేళలలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సింగరేణిలో తొలిసారి మహిళా డంపర్ ఆపరేటర్లు





**-మహిళా సాధికారత దిశగా సింగరేణి కీలక అడుగు**

**రామ్ మందిర్ ఏరియా, మే 15 (జర్నలిస్ట్ ఫైల్) :** సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళలను భారీ డంపర్ ఆపరేటర్లుగా నియమించేందుకు చర్యలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు సింగరేణి సంస్థ వెల్లడించింది .ఓపెన్‌కాస్ట్ గనుల్లో 60 నుంచి 100 టన్నుల సామర్థ్యం గల భారీ డంపర్లను నడిపేందుకు ఆసక్తి ఉన్న మహిళా ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించారు. సిరిసిల్లలోని టైడిస్ సంస్థలో హెవీ మోటార్ వెహికల్ శిక్షణ పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు ప్రస్తుతం డంపర్ పరేటర్లుగా విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. త్వరలో విడుదలయ్యే నియామకాల్లో వీరికి అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు పురుషులకు మాత్రమే పరిమితమైన ఈ క్లిష్టమైన బాధ్యతల్లో మహిళలకు కూడా అవకాశం కల్పించడం సింగరేణిలో విప్లవాత్మక మార్పుగా భావిస్తున్నారు. మహిళా సాధికారత దిశగా సింగరేణి కీలక అడుగులు వేస్తోందని, గనుల రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు సంస్థ కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు.


## జగిత్యాల జిల్లా ప్రభుత్వ వైద్యుల కమిటీ ప్రమాణ స్వీకారం



**-పాల్గొన్న జిల్లా వైద్యాధికారి డా. సుజాత**

**జగిత్యాల, మే 15 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ (టీజీజీడీఏ) జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డా. సుజాత నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డా. కృష్ణమూర్తి, డా. రామకృష్ణ, డా. సుభాష్‌తో పాటు అసోసియేషన్ అధ్యక్షుడు డా. అమరేశ్వర్, ప్రధాన కార్యదర్శి డా. ముస్కు జైపాల్ రెడ్డి, ట్రెజరర్ డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు సిబ్బంది కొరత, పని ఒత్తిడి, మౌలిక సదుపాయాల లోపం, భద్రతా సమస్యలు, ప్రమోషన్లు, వేతనాలకు సంబంధించిన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్యుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సమిష్టిగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో వైద్య రంగానికి సంబంధించిన సమస్యలపై అధికారులతో చర్చలు జరిపి పరిష్కార మార్గాలు అన్వేషించనున్నట్లు వెల్లడించారు

## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :- ఎస్సై మధుసూదన్.



**శిరివెళ్ల:**మండల్ రిధిలోని ఆయా గ్రామాల లో ఉన్నటువంటి ప్రజలు వేసవిలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మధు సూదన్ పిలుపునిచ్చారు. వేసవికాలంలో ఉక్కపోత అధిక వేడి కారణంగా ఆరుబయట ఇంటి ముందు నిద్రించడం వివాహాలు ఉత్సవాల కారణంగా బంధువుల ఇళ్లకు వెళ్లడం, వంటి కారణాల వల్ల అపరిచితులు దొంగల వల్ల చోరీ సంఘటనలు జరిగే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. నివాసాలలో ఉన్న విలువైన వస్తువులు ఆభరణాలు డాక్యుమెంట్లను అపహరించే పరిస్థితులు ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలో భాగంగా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజలు విలువైన వస్తువులను ఆభరణాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకు లాకర్ నందు ఉంచుకోవాలని తెలియజేశారు. గుర్తుతెలియని వ్యక్తులు కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే డయల్ 100 కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు. ఆయా గ్రామాలలోని ప్రధాన కోడళ్ళు ముఖ్య కేంద్రాల వద్ద మరియు ప్రతి ఒక్కరు ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలని తెలియజేశారు.

# కేంద్ర విద్యాలయ స్థలం కేటాయింపుపై ఎమ్మెల్యే సంజయ్‌పై బీజేపీ నేత భోగ శ్రావణి విమర్శలు



**జగిత్యాల, మే 15 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాలలో కేంద్ర విద్యాలయం ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కేంద్ర విద్యాలయానికి స్థలం కేటాయించకుండా ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సీబీఎస్సీ విద్యను విద్యార్థులకు దూరం చేసే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర విద్యాలయాల ఏర్పాటు అంశంపై ఎమ్మెల్యే సంజయ్ చేసిన వ్యాఖ్యలకు స్పందించిన ఆమె, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని సూచించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితో కేంద్ర విద్యాలయం మంజూరైందని, అలాంటి విద్యాసంస్థకు కేవలం 10 ఎకరాల స్థలం కూడా కేటాయించలేకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే విద్యాసంస్థలకు భూములు కేటాయిస్తూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన విద్యాసంస్థలకు మాత్రం భూమి లేదని చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. కేంద్ర విద్యాలయం ఏర్పడితే బీజేపీకి, ఎంపీ అరవింద్‌కు మంచి పేరు వస్తుందనే భయంతోనే ఎమ్మెల్యే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఎంపీ ధర్మపురి అరవింద్‌పై అనవసర విమర్శలు చేస్తే బీజేపీ సహించదని హెచ్చరించిన ఆమె, పదేళ్ల రాజకీయ జీవితంలో అరవింద్‌పై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి రూ. 60 కోట్లు, రాయికల్ మున్సిపాలిటీకి రూ. 15 కోట్లు నిధులు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నెల 18న జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో "ధర్మ దీక్ష" నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర విద్యాలయానికి స్థలం కేటాయించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిండేరు భానుప్రియ, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు దూరిశెట్టి మమత, ఆముదరాజు, సిరికొండ రాజన్న, పూదరి శ్రీనివాస్, జంబర్తి దివాకర్, సుంచు సురేష్, సిరిపురం శ్రీనివాస్, పవన్ సింగ్, గదాసు రాజేందర్, ఇట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబం ఎవరో తెలియని ఒక అనాధ యువకుడు.. చివరి క్షణాల్లో తోడుగా ఉన్న ఎం డి ఆర్ ఫౌండేషన్..





**(జర్నలిస్ట్ ఫైల్)** పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం మండలం తెల్లాపూర్ జిహెచ్ఎంసి డివిజన్ ఉస్మాన్ నగర్ సమీపంలో గుర్తుతెలియని యువకుడు మరణించగా, అతని కుటుంబ సభ్యుల వివరాలు దొరకకపోవడంతో మానవత్వంతో ముందుకు వచ్చిన ఎం డి ఆర్ ఫౌండేషన్ అతనికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది. 'అనాధ శవం" అని సమాజం పిలిచినా... "మన కుటుంబ సభ్యుడు" అన్న భావంతో చివరి వీడ్కోలు ఇవ్వడం మనం చేసే నిజమైన సేవ. ప్రతి మనిషి చివరి ప్రయాణం గౌరవంగా సాగాలి అనే సామాజిక బాధ్యతతో ఎం డి ఆర్ ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు ఫౌండేషన్ ను ప్రశంసిస్తున్నారు. చివరి క్షణాల్లో తోడుగా ఎవరూ లేకపోయినా, అతని చివరి ప్రయాణానికి ఎండీఆర్ ఫౌండేషన్ ప్రేమ తోడైంది

## అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి రెస్క్యూ జట్టు ఘన విజయం



**-విజేతలను అభినందించిన ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, జీఎం రెస్క్యూ శ్రీనివాస్ రెడ్డి**

**రామ్ మందిర్ ఏరియా, మే 15 (జర్నలిస్ట్ ఫైల్) :** రామగుండం: జాంబియా దేశంలో ఏప్రిల్ 25 నుండి మే 5 వరకు నిర్వహించిన 14వ అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి సంస్థ అద్భుత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ వేదికపై తెలుగు వారి ఖ్యాతిని చాటిచెప్పింది. ఈ సందర్భంగా ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ మరియు జీఎం రెస్క్యూ శ్రీనివాస్ రెడ్డి విజేతలైన రెస్క్యూ జట్టు సభ్యులను అభినందించారు. ఈ పోటీలలో 9 దేశాలకు చెందిన 22 జట్లు పాల్గొనగా, సింగరేణి జట్టు అత్యంత కీలకమైన "అండర్ గ్రౌండ్ రెస్క్యూ సినారియో" విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్, రెస్క్యూ స్కిల్స్, రోప్ రెస్క్యూ తదితర మొత్తం ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించగా, సింగరేణి జట్టు ప్రతిభతో ఆకట్టుకుంది. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో సింగరేణి జట్టు 5వ స్థానాన్ని దక్కించుకున్నప్పటికీ, గనుల రక్షణలో అత్యంత కీలకమైన అండర్ గ్రౌండ్ రెస్క్యూ విభాగంలో మొదటి స్థానం సాధించడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. భారతదేశం నుండి మొత్తం నాలుగు జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయి. అందులో సింగరేణి నుండి ఒక జట్టు, కోల్ ఇండియా నుండి ఒక జట్టు, మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (MOIL) నుండి ఒక మహిళా మరియు ఒక పురుషుల జట్టు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. విజేతలైన సింగరేణి రెస్క్యూ జట్టు సభ్యులు: ప్రమోద్ (కెప్టెన్) - సీనియర్ అండర్ మేనేజర్, కేటీకే-5 ఇంక్లైన్ నితిన్ కుమార్ - సీనియర్ అండర్ మేనేజర్, జీడీకే-2 ఆర్. శ్రీకాంత్ - ఫోర్‌మెన్, రామగుండం రెస్క్యూ స్టేషన్ అబాల శ్యామ్ - జేడీకే-11 ఇంక్లైన్ భాను ప్రసాద్ - ఓఎం, ఎంఆర్ఎస్ భూపాలపల్లి రాకేష్ కుమార్ - జేఎంఈటీ, ఎంఆర్ఎస్ భూపాలపల్లి సాయి కృష్ణ - సీనియర్ ఎంఎస్, ఎంఆర్ఎస్ ఎంఎంఈ బృందం సూపరింటెండెంట్ మైన్స్ రెస్క్యూ సర్వీసెస్ రాజేందర్ రెడ్డి పర్యవేక్షణలో పోటీలలో పాల్గొంది. అంతర్జాతీయ జడ్జిలుగా సింగరేణి అధికారులుఈ పోటీలకు మరో ప్రత్యేకతగా సింగరేణి నుండి ఇద్దరు అధికారులు అంతర్జాతీయ జడ్జిలుగా వ్యవహరించారు.

## నిర్మల్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి



**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్ జిల్లా, మే 15 (జర్నలిస్ట్ ఫైల్) :** నిర్మల్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, నిర్మల్ మునిసిపాలిటీకి సంబంధించి పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో ప్రతిరోజు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వాన కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. త్రాగునీరు నిల్వ ఉంచే నీటి ట్యాంకులను శుభ్రపరచాలని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా త్రాగునీరు అందించాలని వివరించారు. పట్టణంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని తెలిపారు. పెండింగ్ పన్నుల వసూలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పట్టణ ఆదాయం పెంపుపై దృష్టి పెట్టాలని చెప్పారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలిగితే వెంటనే స్పందించి, ఆ సమస్యలు తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిపొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకివలసలు





**-మునిగేపల్లి సర్పంచ్, ఐదుగురు వార్డు సభ్యుల చేరిక**

**ఖమ్మం, మే 15 (జర్నలిస్ట్ ఫైల్) :** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో అధికార పార్టీలోకి వలసలు ఊపందుకున్నాయి. మునిగేపల్లి సర్పంచ్ గంగా స్రవంతి తన అనుచర వర్గంతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఐదు నెలల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన గంగా స్రవంతి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సర్పంచ్‌తో పాటు ఆమె వెన్నంటి గెలిచిన ఐదుగురు వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు మంత్రి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపుపై గవర్నర్ పిలుపు.



**- అధికార వాహనాల వినియోగాన్ని 50 శాతం తగ్గిస్తున్న లోక్ భవన్**

**- ప్రధాని పిలుపును అందరూ పాటించాలని సూచన**

**హైదరాబాద్, మే 15 :** అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన ఇంధన సంక్షోభ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఇంధన పొదుపుపై ఇచ్చిన పిలుపును తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రశంసించారు. జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం ప్రధాని స్వయంగా తన కాన్వాయ్ పరిమాణాన్ని తగ్గించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. గవర్నర్ మాట్లాడుతూ తాను లోక్ భవన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వాహనాల వినియోగాన్ని తగ్గించే విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ మారకద్రవ్య వ్యయాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా ధనాన్ని ఆదా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో లోక్ భవన్‌లో అధికారిక వాహనాల వినియోగాన్ని 50 శాతం మేర తగ్గించాలని నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ వెల్లడించారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే వాహనాలను వినియోగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో ఇంధన పొదుపు చర్యలు మరింత విస్తరించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని శాఖలకు కూడా ఇదే విధమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిను గవర్నర్ కోరారు. ప్రభుత్వ వాహనాల వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమిష్టిగా ఇంధన సంరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇంధన పొదుపు కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని గవర్నర్ పేర్కొన్నారు. అనవసర ప్రయాణాలను తగ్గించడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వవచ్చన్నారు. బాధ్యతాయుత పాలనకు ఇలాంటి చర్యలు దోహదపడతాయని తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ పరిస్థితుల్లో ఇంధన సంరక్షణ అత్యంత అవసరమని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, పౌరులు కలిసి పనిచేస్తే రాష్ట్రవ్యాప్తంగా మంచి సందేశం వెళ్తుందని అన్నారు. ఇంధన పొదుపు, బాధ్యతాయుత వినియోగం ద్వారా దేశ ప్రయోజనాలను కాపాడుకోవచ్చని సూచించారు.

## టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన పెమ్మసాని



- అనారోగ్య కారణంగా మృతి చెందిన బెల్లంకొండ సురేష్
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** అనారోగ్యం కారణంగా మృతి చెందిన బెల్లంకొండ సురేష్ కుటుంబాన్ని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్‌తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం పరామర్శించారు.
బెల్లంకొండ సురేష్ ఒక కార్యకర్తగా పార్టీకి వెన్నంటి నడిచారని, ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆ కుటుంబాన్ని పెమ్మసాని ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం వారి కుటుంబానికి ఎమ్మెల్యేతో కలిసి ఆర్థిక సహాయం అందించారు. సురేష్ కుటుంబానికి అండగా ఉండటం తమ బాధ్యత అని, ఎలాంటి సహకారం కావాలన్నా తాము ఉన్నామని చెబుతూ ఆ కుటుంబానికి పెమ్మసాని భరోసా ఇచ్చారు.

## భక్తుల సౌకర్యార్థం 10 స్నాన ఘట్టాలు



- మఠాధిపతులు శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి

**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠంలో భక్తుల సౌకర్యార్థం 10 స్నాన ఘట్టాలు ఏర్పాటు చేస్తున్నట్లు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం మఠాధిపతులు శ్రీ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి తెలియజేశారు. గుడికి తూర్పు భాగాన గోశాలకు వెనుక భాగంలో ఈ స్థాన ఘట్టాలు ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు. వీటిని నెల లేక రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. వీటిని నిర్మించిన తరువాత యాత్రికులకు ఉచితంగా స్నానాలు చేసుకొనుటకు ఉపయోగిస్తామని ఆయన వివరించారు. వచ్చే ఏడాది నుంచి భక్తుల సౌకర్యార్థం చెప్పులు భద్రపరుచుటకు వసూలు చేయు రుసుమును అలాగే లెట్రిన్ కు పోవు యాత్రికులకు నుంచి రాబట్టు రుసుమును తీసుకోకుండా ఉచితంగానే ఏర్పాటు చేయుటకు మున్ముందు ప్రయత్నం చేస్తామని ఆయన మనసులోని మాటను వెలిబుచ్చారు. ప్రస్తుతం పై రెండు వాటికి టెండర్లు వేయడంతో ఈ ఏడాది వాటిని కొనసాగిస్తామని వచ్చే ఏడాది చెప్పులు, లెట్రిన్(బాత్రూములు) టెండర్లను వేయకుండా భక్తులకు ఉచితంగానే ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.

## కిశోర బాలికలకు అవగాహన



**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):** ఐసీడీఎస్ కాకుమాను మండలం సెక్టర్ పరిధిలో కొండపాటూరు గ్రామంలో సెక్టార్ సూపర్ వైజర్ వెంకాయమ్మ ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా సూపర్ వైజర్ లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం, హెచ్ ఐ వి గూర్చిన అంశాల గురించి వివరించారు. ప్రధానంగా కిశోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. గర్భిణీ లు బాలింతలు, చిన్నారుల ఆరోగ్య జాగ్రత్తలు, తీసుకోవాల్సిన ఆహార విషయాలను తెలియపరిచ్చారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ స్వాతి, అంగన్వాడి సిబ్బంది ప్రశాంత కుమారి, శారద, ప్రశాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి జవాబుదారీగా ఉంటా : ఎమ్మెల్యే నసీర్

- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం
- ప్రభుత్వ సేవలను గుమ్మానికే తీసుకొస్తాం
- ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి
- ప్రజాదర్బార్ లో అర్జీలు స్వీకరించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రజా దర్బార్ లో స్వీకరించిన ప్రతి అర్జీకి తాను జవాబుదారీగా ఉంటానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను సావధానంగా ఆలకించారు. ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, మురుగు నీరు, వ్యక్తిగత సమస్యల కోసం ఎక్కువ అర్జీలు ప్రజలు సమర్పించారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తామని, వెంటనే అధికారులకు ఆదేశాలు ఇస్తామని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి వారధిగా ప్రజాదర్బార్ నిలుస్తోందని అన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ అ-ర్హతను బట్టి మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం ప్రజాదర్బార్ రోజునే కాకుండా సమస్యలు ఉంటే తనను ఎప్పుడైనా కలవచ్చని సూచించారు. వృద్ధులు, వితంతువులు పింఛన్ల కోసం అర్జీలు అందజేశారు. త్వరలోనే నూతన పింఛన్లు మంజూరవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డుల్లో తప్పులు సవరించాలని కొందరు అర్జీలు దాఖలు చేయగా.. వెంటనే సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో కేవలం 18 నెలల కాలంలోనే వందల కోట్ల రూపాయలతో సీసీ డ్రెయిన్లు, రోడ్లు, మంచినీటి పైపులైన్లు నిర్మించామని తెలిపారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వివిధ కారణాలను అడ్డుపెట్టి పింఛన్లకు ఎసరు పెట్టారని, రేషన్ కార్డులు తీసేశారని తెలిపారు. అర్హతను బట్టి వీరందరికీ తిరిగి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి వికాసం కనిపిస్తోందని చెప్పారు.

## పశ్చిమ నియోజకవర్గంను సమస్యల రహితంగా తీర్చిద్దిటమే లక్ష్యం - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

- 39 మందికి రూ.63,57,140 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంను సమస్యల రహితంగా, అభివృద్ధి బాటలో ముందుకు సాగాలనే సంకల్పంతో వారానికి మూడు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజా గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. లిఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...లి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు నేరుగా కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలియజేస్తుండగా, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారమవుతున్నాయని, మరికొన్నింటికి సమయం పట్టే పరిస్థితి ఉన్నా ప్రజలకు పూర్తి సమాచారం అందిస్తున్నామని తెలిపారు.
అదేవిధంగా 39 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం రూ. 63,57,140 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. బడుగు బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిజమైన ఆపన్నహస్తంగా నిలుస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

**ప్రజలు అందజేసిన అర్జీలు:**
మాలపాటి ప్రియాంక తనకు ఉద్యోగం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.
గుజ్జనగుండ్లకు చెందిన లంకపల్లి వేణుగోపాల్ దివ్యాంగుల కోటాలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు శాంతినగర్ 4వ లైన్ ప్రాంత ప్రజలు తమ కాలనీలో డ్రైన్లు, రోడ్లు మంజూరు చేయాలని కోరారు.
నల్లచెరువు 20వ లైన్ లింక్ రెండవ అడ్డరోడ్డులో ర్యాంపు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వినతిపత్రం అందజేశారు.
అచ్చి రామలక్ష్మి తనకు టిడ్కో గృహం మంజూరు చేయాలని కోరారు.
గుజ్జనగుండ్ల ఆటో యూనియన్ సభ్యులు ట్రాఫిక్ సమస్యలు లేకుండా సర్కిల్ వద్ద సదుపాయాలు కల్పించుకునేందుకు అనుమతి ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయం : ఎమ్మెల్యే రామాంజనేయులు



**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక శాసనసభ్యులు డా బూర్ల రామాంజనేయులు కాకుమాను గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా దర్బార్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనను చేరువ చేస్తున్నామన్నారు.
ప్రజల కష్టాలను వారి సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ప్రధానంగా గ్రామాలలో జరగబోయే మరియు జరగవలసిన అభివృద్ధి పనులు, పింఛన్లు, రేషన్ కార్డులు , రెవెన్యూ సమస్యలు, సాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు, స్థానిక మౌలిక సదుపాయాలు వంటి వివిధ సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించడం జరిగిందన్నారు . ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించడం, మరికొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నగర్, జింకల నగర్ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఎం మండల కమిటీ డిమాండ్
- ప్రజల దాహార్తి తీర్చాలని ఎం.ఎల్.ఏ కు వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం బృందం



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ జింకలనగర్ కు తాగునీటి సౌకర్యం కల్పించి ప్రజల దాహార్తిని తీర్చాలని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినితి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం మండల పర్యటనకు వచ్చిన ఎం. ఎల్. ఏ కు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మండల కమిటీ సభ్యులు, గోవింద్, హరి లు మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని భగత్ సింగ్ నగర్, జింకల నగర్ లో దాదాపు 170 కుటుంబాల ప్రజలు నివసిస్తున్నారని నిత్యం రోజువారీ కూలి పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్న ప్రజలు తమ కాలనీల్లో నీటి సదుపాయం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. జింకల నగర్ లో కరెంట్ సదుపాయం కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని వారు తెలిపారు. గతంలో ఉన్న విద్యుత్ కనెక్షన్ ను కూడా ప్రస్తుతం విద్యుత్ అధికారులు తొలగించడంతో కాలని ప్రజలు అంధకారంలోనే జీవనం సాగిస్తున్నారని వారు తెలిపారు. అలాగే భగత్ సింగ్ నగర్ లోని నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంక్ ను ఉపయోగంలోకి తీసుకు వచ్చి కాలని వాసుల నీటి సమస్యను పరిష్కరించాలని వారు మైదుకూరు శాసనసభ్యులు ని కోరారు. ప్రజా సమస్యలపై స్పందించిన మైదుకూరు శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ కాలనీ ప్రజలకు నీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రతి ఇంటికి పైప్ లైన్ ద్వారా నీరు అందేలాగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ సమస్యను పది రోజుల్లో పరిష్కరించాలని అందరి ముందే కరెంటు ఏఈ కి చరవాణి ద్వారా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోసిపిఎం నాయకులు అజయ్, రాహుల్, అరవింద్, కళావతి, అనూష, దేవా పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిల్లా టాపర్ ఉదయశ్రీని అభినందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** మైదుకూరు మండలంలోని శెట్టివారిపల్లె ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని ఈ విద్యా సంవత్సరంలో పసల వీర ఉదయశ్రీ 592/600 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానం పొంది ప్రతిభ కనబరిచినందుకు ఎమ్మెల్యే మరియు కలెక్టర్ ఆమెను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## కార్యకర్తల కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది



**ప్రత్తిపాడు (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు రూరల్ మండలం, లాల్ పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని మరియు సీనియర్ కార్యకర్త పల్లెపోగు రాము ఇటీవల గుండెపోటు వలన మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి పార్టీ తరపున అన్నివేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):** కౌమర దశ బాలికల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని అంగన్వాడీ సిబ్బంది సూచించారు. మండలం పరిధిలోని వల్లూరు గ్రామంలో కిశోర వికాసం లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మాట్లాడుతూ గర్భిణి స్త్రీల సంరక్షణ, పాలిచ్చే తల్లుల ఆరోగ్యం, కౌమర దశ బాలికల ఆరోగ్యం, పరిశుభ్రత, తదితర అంశాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సిబ్బంది ప్రేమలత, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలధార-జలహారతి సాగునీటి సంరక్షణలో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్ట

- జలధార జల హారతి - సాగునీటి సంరక్షణలో భాగంగా మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె, శెట్టివారిపల్లె చెరువుల అభివృద్ధి పనులకు శ్రీకారం




**మైదుకూరు(జర్నలిస్ట్ ఫైల్ ):** మంచి ఆలోచన, చక్కటి ప్రణాళికతో అడుగు ముందుకేయాలే గానీ జిల్లాలో అభివృద్ధి పనులకు ఏ మాత్రం నిధుల కొరత లేదని... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జలధార జల హారతి – సాగునీటి సంరక్షణ లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తోకలిసి మైదుకూరు మండలం శెట్టివారిపల్లె చెరువుకు నీరందించే పనులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలమే సంపద దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపద సృష్టించవచ్చన్నారు. నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. చెరువుల పునరుద్ధరణ నీటి సంరక్షణ భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం చేయపట్టడం జరుగుతోందన్నారు. జిల్లా స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని నీటి వినియోగదారుల సంఘాలు గ్రామపంచాయతీలు ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలన్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో చక్కటి ప్రణాళికలతో జలాధార కార్యక్రమం ద్వారా భూగర్భజలాలను సంరక్షించి సాగునీటి కొరతను తీర్చే పనులు జరుగుతున్నాయన్నారు.
జలాధార కార్యక్రమంలో భాగంగా.. ముదిరెడ్డిపల్లె అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడంతో అటు శెట్టివారిపల్లె చెరువుకు ఎస్. ఆర్. 1ఒ2 కాలువల అనుసంధానం చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ చెరువుకు నీరందితే ఆయకట్టు ప్రాంత రైతులకు ఎలాంటి సాగునీటి కష్టాలు ఉండవన్నారు. రైతు ఆలోచనా విధానంలో మార్పు రావాలని సూచించారు. రైతు ఆలోచనలో మార్పు వస్తేనే లాభాల బాటలో నడవగలడన్నారు. రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ ఆదాయంలో స్థిరత్వాన్ని అందించేవి ఉద్యాన పంటలే అన్నారు. అధిక తక్కువ నీటి ఖర్చుతో అధిక దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటల సాగుపై మొగ్గుచూపాలన్నారు.
విద్యా విషయానికి వస్తే ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చక్కటి ఫలితాలను అందిస్తున్నాయన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాలు అత్యున్నతమైన విద్యనందిస్తూ విద్యార్థులు బంగారు భవిష్యత్తులకు బాటలు వేస్తున్నాయన్నారు.
కార్పొరేట్ పాఠశాలల్లో అధిక డబ్బులు వెచ్చించి నష్టపోకుండా స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో గ్రామానికి చెందిన ఉదయశ్రీ జిల్లాలో ద్వితీయ స్థానం సంపాదించి జిల్లాకే గర్వకారణంగా నిలవడం అభినందనీయమన్నారు. ఇలాంటి విద్యా రత్నాలు ప్రభుత్వ పాఠశాలలో ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు.
మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి సూచనలు జిల్లాకు చక్కటిసీజన్లకు అనుగుణంగా కాలానికి అనుగుణంగా పంటలను మార్పు చేసుకోవాలన్నారు. చెరువులు గ్రామాల సహజ సంపద అని చెరువులలో నీరు గ్రామంలో ప్రతి ఒక్కరి స్థిరఆస్తి అన్నారు. ప్రతి గ్రామంలోను రైతులు వారి జలఆధారం వారి పంటల సాగు, నీటి వినియోగంపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా మైదుకూరు నియోజకవర్గంలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.
జిల్లాలో వినూత్న ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం ఆయన ప్రత్యేకత అన్నారు. జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ వ్యవస్థకు రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. మన ప్రాంతంలో చెరువులు సాగునీటి కాలువలు తదితర అన్ని రకాల ఇరిగేషన్ పనుల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడు ముందుందన్నారు ముదిరెడ్డిపల్లెలో నూతనంగా నిర్మించిన రామలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ముద్దిరెడ్డిపల్లె చెరువును పరిశీలించి చెరువులో అభివృద్ధికి సంబంధించి పనుల ప్రణాళికల గురించి అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్ డ్వామా డీఆర్డీఏ పీడీలు అదిశేషారెడ్డి రాజ్యలక్ష్మి స్థానిక నాయకులు సాగునీటి సంఘాల సభ్యులు ఇరిగేషన్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## సర్ ఆర్థర్ కాటన్ ఆశయాలు చిరస్మరణీయం: మంత్రి కందుల దుర్గేష్



- గోదావరి జిల్లాల భాగ్యవిధాత, అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్:మంత్రి దుర్గేష్
- 223వ జయంతి సందర్భంగా ఎక్స్ వేదికగా స్మరించుకున్న మంత్రి దుర్గేష్

**నిడదవోలు(జర్నలిస్ట్ ఫైల్) :** గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసి, కోటి ఎకరాల మాగాణానికి జీవనాడిని అందించిన నిస్వార్థ ప్రజా సేవకుడు, అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ 223వ జయంతి సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కాటన్ దొర సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... గోదావరి డెల్టాకు జీవం పోసి, ఈ ప్రాంత రైతాంగానికి నూతన దిశానిర్దేశం చేసిన మహోన్నత దార్శనికుడు సర్ ఆర్థర్ కాటన్ అని అభివర్ణించారు. అప్పటి ఆంగ్ల ప్రభుత్వంతో పోరాడి, వారిని ఒప్పించి.. ఇక్కడి ఆంధ్రుల హృదయాలను మెప్పించిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు.

రాజమహేంద్రవరం సమీపంలోని ధవలేశ్వరం వద్ద కాటన్ దొర నిర్మించిన ఆనకట్టను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. దశాబ్దాల క్రితం ఆయన చూపిన చొరవ వల్లే నేడు లక్షలాది మందికి సాగు, తాగునీరు అందుతోందని, నాటి ఆయన కృషి నేటికీ కోట్లాది మందికి జీవనాధారంగా నిలిచిందని అన్నారు. ఒక బ్రిటీష్ అధికారి అయ్యుండి కూడా స్థానిక ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన కాటన్ దొరను తెలుగు ప్రజలు తమ గుండెల్లో గుడి కట్టుకున్నారని తెలిపారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రతి ఏటా ఆయన జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రజలు స్వచ్ఛందంగా నిర్వహించుకోవడమే ఆయన గొప్పతనానికి నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుల నియామకం

- పలువురు నేతలకు కీలక బాధ్యతలు

**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్) :** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో పలువురు జిల్లా అధ్యక్షులను నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ ప్రకటించింది. పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయి వరకు పార్టీ విస్తరణ లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. నూతన జిల్లాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో స్థానిక స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షుల్లో పోలవరం నూతన జిల్లాకు ఈకా బుల్లికొండలు దొర, మార్కాపురం నూతన జిల్లాకు పోశం వెంకట కృష్ణారావు, బాపట్ల జిల్లాకు ముప్పల వెంకట రమణారావు, అన్నమయ్య జిల్లాకు పులిరెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డిలను నియమించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో కొత్త అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలని పార్టీ నాయకత్వం ఆకాంక్షించింది.

## విజయవాడలో 10 వేల మంది డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన



- బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ముగింపు వేడుకలు

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 17న విజయవాడలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 10 వేల మంది డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గుంటూరు అరండల్‌పేటలోని యోగి భవన్‌లో శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని డప్పు కళాకారుల బృందాలు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా ఎస్సీ మోర్చా ఇన్‌చార్జి శాంత కుమార్ మాట్లాడుతూ, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా కబడ్డీ పోటీలు, కోలాటం, భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ నెల 17న విజయవాడలో జరిగే డప్పు కళాకారుల భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పత్రికా విలేకరుల సమావేశానికి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కంతేటి బ్రహ్మయ్య, కోస్తా ఆంధ్ర ఇన్‌చార్జి మేకల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏసుబాబు, గట్టుపల్లి అబ్రహం, జిల్లా కార్యదర్శి మహా లక్ష్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్ పెరికల ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక రైతు బజార్‌కు శంకుస్థాపన...రూ.6 కోట్లతో 100 షాపుల నిర్మాణం

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు నగరంలోని పట్టాభిపురంలో ఆధునిక రైతు బజార్ నిర్మాణ పనులకు కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి గురువారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.6 కోట్ల వ్యయంతో 100 షాపులు, ఆధునిక సౌకర్యాలతో రైతు బజార్ నిర్మాణం చేపడుతున్నట్లు పెమ్మసాని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బజార్ ఆలోచనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1999లో ప్రారంభించారని గుర్తుచేశారు. రైతులను నేరుగా వినియోగదారులతో అనుసంధానం చేస్తూ మధ్యవర్తుల వ్యవస్థను తగ్గించే లక్ష్యంతో రైతు బజార్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

గుంటూరులో ఇప్పటికే మూడు రైతు బజార్లు ఉన్నప్పటికీ పార్కింగ్, టాయిలెట్లు, పరిశుభ్రత, మౌలిక వసతుల కొరత కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలను దృష్టిలో



పెట్టుకుని ఆధునిక సదుపాయాలతో కొత్త రైతు బజార్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలను వినియోగిస్తూ సుమారు 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.

రైతులు, మహిళా సంఘాలు, కమర్షియల్ వినియోగం కోసం ప్రత్యేకంగా షాపులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని జీ ప్లస్ వన్ లేదా జీ ప్లస్ టూ నమూనాలో డిజైన్లు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీతో పాటు వివిధ శాఖల మధ్య సమన్వయం లేక ప్రాజెక్టు ఎన్నో సంవత్సరాలు పెండింగ్‌లో నిలిచిపోయిందని, ఎమ్మెల్యే గల్లా మాధవి సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు.

కాంట్రాక్టర్లు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు విశాలంగా ఉండేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. రైతు బజార్ పూర్తయిన తర్వాత గుంటూరు నగరానికి మరో ఆధునిక వాణిజ్య కేంద్రంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మిర్చి యార్డ్ చైర్మన్ అప్పారావు, జనసేన కార్యదర్శి గాదె వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ముగింపు వేడుకలకు భారీ ఏర్పాట్లు

- డప్పు కళాకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : పనతల సురేష్

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఈ నెల 17న ఘనంగా నిర్వహించనున్నట్లు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ తెలిపారు. విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనం ప్రాంగణంలో ఎయిర్ బెలూన్‌ను ఎగరవేసి కార్యక్రమ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆర్ఎస్ఎస్ నేత పి.వి.ఎన్ మాధవ్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న జరిగే ముగింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, పి.వి.ఎన్ మాధవ్ పాల్గొంటారని తెలిపారు.



డప్పు కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పనతల సురేష్ డిమాండ్ చేశారు. 40 ఏళ్లు దాటిన డప్పు కళాకారులకు పెన్షన్ కల్పించాలని, ప్రతి పంచాయతీలో దండోరా పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. సంగీత కళాశాలల్లో డప్పులకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి అధ్యాపకులను నియమించాలని సూచించారు. డప్పు కళాకారులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ, గత పాలకులు అంబేద్కర్‌ను కొందరికే పరిమితం చేశారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ చరిత్రను ప్రతి ఒక్కరికీ చేరవేసేలా అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.

ఈ నెల 17న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి అంబేద్కర్ స్మృతి వనం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ గంటపాటు డప్పు ప్రదర్శన చేపడతామని తెలిపారు.

## నేడు శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :** 'స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో పర్యటించనున్నారు. రేపు ఉదయం 9.00 గంటలకు ఉండవల్లి క్యాంప్ ఆఫీస్ నుంచి బయలుదేరి 10.40 గంటలకు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం తామ్రపల్లి చేరుకుంటారు. అనంతరం సీఎం నరసన్నపేటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 11.00గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు 'స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరుకానున్నారు. మధ్యాహ్నం 1.20 గంటలకు నరసన్నపేటలోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ దగ్గర ప్రజలతో సమావేశమై స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలపై ప్రజలతో మాట్లాడనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2.10 గంటల నుంచి 3.40 గంటల వరకు తామ్రపల్లి గ్రామంలో నిర్వహించే స్థానిక పార్టీ కేడర్ సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. 3.55 గంటలకు తామ్రపల్లి నుంచి తిరుగు ప్రయాణమై సాయంత్రం 5.35 గంటలకు ఉండవల్లి క్యాంప్ ఆఫీసుకు చేరుకుంటారు. రాష్ట్రంలో గత 16 నెలలుగా ప్రతీ నెలా 3వ శనివారం రాష్ట్ర ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, పర్యావరణం వంటి అంశాల్లో పురోగతి సాధించాలని ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారు.

# జిల్లా మహానాడు ఏర్పాట్లపై టిడిపి సన్నాహక సమావేశం

- కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలు : పిల్లి మాణిక్యరావు

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** జిల్లా టిడిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు అధ్యక్షతన జిల్లా మహానాడు సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యుడు గుత్తికొండ ధనుంజయరావు, ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందు గుండెపోటుతో మృతిచెందిన రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి బెల్లంకొండ సురేష్, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పొనుగుపాడు గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు వేమూరి



అశోక్, జమ్ముల సీతారామయ్యలకు నివాళులర్పిస్తూ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని, దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల బలం టిడిపికి ఉందన్నారు. కార్యకర్తల కృషి వల్లే పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమం టిడిపి కార్యకర్తలకు నిజమైన పండుగ అని పేర్కొంటూ, గుంటూరు జిల్లా స్థాయి మహానాడు కార్యక్రమాన్ని ఈ నెల 24న సాయంత్రం 5 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు హాజరవుతారని చెప్పారు. జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గల్లా మాధవి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకుడు నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా నిర్వహించే మహానాడు టిడిపి కుటుంబ సభ్యులకు అతిపెద్ద పండుగ అని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అచ్చ ప్రాజెక్టుతో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యా విప్లవానికి శ్రీకారం

- అంగన్వాడీ కార్యకర్తలే ప్రభుత్వ పథకాల అసలైన బలస్తంభాలు
- తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాల్సిన ఆవశ్యకత ఉంది
- స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేయాలి
- మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రలో చిన్నారుల చదువులు (అచ్చ) ప్రాజెక్టుతో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యా విప్లవానికి నాంది పలుకుతుందని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి తెలిపారు.

స్థానిక ఇరిగేషన్ కాంపౌండ్ కార్యాలయంలోని ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ లో అచ్చ (ఆంధ్రాలో చిన్నారుల చదువులు) ప్రాజెక్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి లాంఛనంగా పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి మాట్లాడుతూ... అంగన్వాడీ కార్యకర్తల సేవలను అభినందిస్తూ, వారి సవాళ్లను, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. రాష్ట్రంలో ఏ పథకం అమలు కావాలన్నా, చిట్టచివరి లబ్ధిదారునికి చేరడంలో అంగన్వాడీ కార్యకర్తలే ప్రధాన భూమిక పోషిస్తారని ఆమె కొనియాడారు. ఒక రోజు అంగన్వాడీ కార్యకర్తగా నేను అని చెపుతూ... సెక్రటరీ హోదాను పక్కన పెట్టి, ఒక రోజు అంగన్వాడీ కార్యకర్త ఎదుర్కొనే రోజువారీ కష్టాలను (పిల్లలను తీసుకురావడం, వంట చేయడం, డేటా అప్‌లోడ్ చేయడం, తల్లిదండ్రులను ఒప్పించడం) ఆమె కళ్ళకు కట్టినట్లు వివరించారు. మారుతున్న సామాజిక దృక్పథం... గతంలో ఆసుపత్రి ప్రసవాల పట్ల ఉన్న భయాందోళనలు ఇప్పుడు పోయి,




నూరు శాతం (100%) ఆసుపత్రి ప్రసవాలు జరుగుతున్నాయని, అదే విధంగా అంగన్వాడీ ల పట్ల కూడా నమ్మకం పెరగాలని ఆకాంక్షించారు.

అంగన్వాడీ సెంటర్లో అక్కడక్కడా మౌలిక సదుపాయాల కొరత (టాయిలెట్లు, తాగునీరు) ఉన్నప్పటికీ మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. సుమారు 11-12 లక్షల మంది పిల్లలు రావాల్సి ఉండగా, ప్రస్తుతం 8-8.5 లక్షల మందే అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్నారని, ఈ సంఖ్య క్రమేపీ పెరగాలని పేర్కొన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు (సృజన ఫౌండేషన్, క్రిప్స్ ఫౌండేషన్) విడివిడిగా కాకుండా, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఒకే రకమైన శిక్షణను (ఖఅఅటశీతీఎళ్ఎ) అందించాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల ఎదుగుదలలో భాగస్వాములు కావాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ పిల్లలతో సమయం గడపాలని, అది వారి బాధ్యత అని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ వంటి చర్యల ద్వారా అంగన్వాడీ ల పనిభారం తగ్గుతుందని, హెల్పర్లను కూడా విద్యాబోధనలో భాగస్వాములను చేయాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు కేవలం ఐసీడీఎస్ కే పరిమితం కాకుండా ఆశా, ఏఎన్ఎం, గ్రామ సర్పంచ్‌లతో కలిసి పనిచేసి బెస్ట్ అంగన్వాడీ గా నిలవాలని ముఖ్య కార్యదర్శి ఏ. సూర్యకుమారి పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ....అంగన్వాడీ చిన్నారుల కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని రెండు ఆస్పిరేషన్ బ్లాక్స్ (పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం) మినహాయించి, మిగతా చోట్ల అంగన్వాడీల పనితీరులో గణనీయమైన మార్పు కనిపిస్తోందని చెప్పారు. నీతి ఆయోగ్ సహకారంతో వెనుకబడిన బ్లాక్స్‌లో కూడా అభివృద్ధి సాధిస్తామని, చిన్నారులు మంచి పౌరులుగా ఎదిగేలా తమ టీం మొత్తం కృషి చేస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుకు సహకరిస్తున్న గేట్స్ ఫౌండేషన్, సుజన ఫౌండేషన్ మరియు ఇతర భాగస్వాములకు జిల్లా కలెక్టర్ డా లక్షిశా కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎమ్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా 55,746 అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, ముందస్తు బాల్య విద్య వంటి సేవలు అందుతున్నాయన్నారు. 1975 లో ఐసిడిఎస్ ప్రారంభమైనప్పుడు కేవలం పోషకాహారం అందించడమే లక్ష్యంగా ఉండేదని, ముఖ్యంగా రక్తహీనత ఉన్న మహిళలకు, పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. చిన్నారుల్లో 6 ఏళ్ల లోపు 85% మెదడు అభివృద్ధి చెందుతుందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. అందుకే శారీరక,మానసిక ఎదుగుదలకు ఈ వయస్సు చాలా కీలకమని ప్రభుత్వం గుర్తించిందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అంగన్వాడీల ద్వారా అర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్‌ను బలోపేతం చేస్తున్నామన్నారు.'అచ్చ' (ఆంధ్రాలో చిన్నారుల చదువు) ప్రాజెక్ట్ ఇది కేవలం ఒక ప్రోగ్రామ్ మాత్రమే కాదని, ఒక మార్పుకు నాంది అని అన్నారు. అంగన్వాడీల్లో విద్య నాణ్యతను పెంచడం, కార్యకర్తల సామర్థ్యాన్ని పెంపొందించడం ఆటపాటల ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి కలిగించేలా ఈ ప్రాజెక్ట్ రూపొందించబడిందన్నారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఆర్థికంగా, సాంకేతికంగా సహకరిస్తున్న అన్ని సంస్థలకు, ప్రతినిధులకు డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

క్రిస్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి మాజీ ఐఏఎస్ అధికారి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. క్రిస్ప్ ఫౌండేషన్ ద్వారా దేశంలో 14 రాష్ట్రాల్లో విద్యా సంబంధ కార్యక్రమాల్లో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూడా అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీప్రైమరీ లెవల్ విద్యార్థులకు సంబంధించి సహకారం అందిస్తున్నామన్నారు. ముందుగా అచ్చ ప్రాజెక్ట్ కు సంబంధించిన లోగో, బ్రోచర్స్ ను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ఐసీడీఎస్ జాయింట్ డైరెక్టర్ కె. ప్రవీణ, ఆర్జేడీ పి.సుజాత రాణి, ఏడీ స్వరాజ్య లక్ష్మి, ఐసీడీఎస్ డైరెక్టరేట్‌కు చెందిన ఉదయలక్ష్మి, రాజారాణి, ఎన్టీఆర్ జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రుక్సానా భేగం, నోడల్ ఆఫీసర్ సీహెచ్. సాయి గీత, క్రిస్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కే. సంధ్యా రాణి, సుజనా ఫౌండేషన్ కు చెందిన శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన సీడీపీవోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వివిధ ఎన్జీవో సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467